TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 77 శనివారం, ఏప్రిల్ 11, 2026, పేజీలు - 08 వెల : 4/-

## రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన

# ప్రతి గింజ కొనుగోలు



**ఖమ్మం జిల్లా :** రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కూసుమంచి మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా వెంకటాపురం గ్రామంలో దేపంగి శ్రీకాంత్, వీరకుమారి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చేగొమ్మ గ్రామంలో ఒక కోటి 52 లక్షలతో నిర్మించిన 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్ లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గడిచిన రెండు సంవత్సరాల మూడు నెలల్లో అన్ని వర్గాల వారికి, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రైతుల సంక్షేమంతో పాటు వారి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే అన్న మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 20 వేల 670 కోట్లు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేశామని మంత్రి తెలిపారు. రైతు భరోసా ద్వారా ప్రతి పంటకు ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేలు ఇస్తున్నామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని,సన్న వడ్లను ఇతర ప్రాంతాలకు పంపకుండా పట్టించి పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొన్నామని, ఇకముందు కూడా కొంటామని, కొన్న వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో ప్రజా ప్రభుత్వం డబ్బులు జమ చేస్తున్నదని తెలిపారు. రైతులు పండించిన పంట నిల్వ ఉంచాలంటే వాటికి గోదాముల అవసరమున్నదని, సొసైటీ ద్వారా వెయ్యి మెట్రిక్ టన్నుల కెపాసిటీతో రెండు గోదాములు చేగొమ్మలో నిర్మించుకొని నేడు ప్రారంభించుకున్నామని తెలిపారు. రైతులకు భరోసాగా భూ భారతి తీసుకొచ్చి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల 80 వేల మందికి కొత్త పాసు పుస్తకాలను అందజేశామని, ప్రతి అంగుళాన్ని సర్వే చేసి రైతుల పాసు పుస్తకంలో భూమి సర్వే మ్యాప్ ను ప్రింట్ చేసి భవిష్యత్ లో భూమి పంచాయతీలు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను రాబోయే కొద్ది రోజుల్లోనే ఇస్తామని, మూడు, నాలుగో విడతలలో కూడా అర్హులైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇళ్లులు ఇస్తామని తెలిపారు. ప్రతి సోమవారం కట్టిన ఇంటి లెవెల్ కు అనుగుణంగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. రైతులు, ఆడబిడ్డలు ఆత్మ గౌరవంతో బతికేలా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు, ప్రతి వర్గాన్ని ప్రభుత్వం ఆదుకుంటూ, భవిష్యత్తులో మరింత అండగా ఉంటుందని తెలిపారు. చేగొమ్మ గ్రామస్తులు కోరిన విధంగా కొండాపురం రోడ్డును రాబోయే వర్షాకాలం లోపు పూర్తి చేయిస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్మించుకున్న రెండు గోదాములు నేడు మంత్రివర్యుల చేతుల మీదుగా ప్రారంభించుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. 2 గోదాములు ప్రారంభించు కోవడంతో రెండు వేల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ కెపాసిటీ జిల్లాలో పెరిగి, జిల్లాలో పండించిన పంటకు స్టోరేజ్ వెసలుబాటు వచ్చిందని, వేరే జిల్లాలపై ఆధారపడకుండా సీజన్ కు ముందు గోదాములు అందుబాటులోకి తీసుకొని వచ్చామని అన్నారు. పంట కోతల ఆధారంగా ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేసి, ధాన్యం కొనుగోళ్లు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## డీజీపీ ముందు డిప్యూటీ కమాండర్ కేశాలు సహా

# 42 మంది లొంగుబాటు



**హైదరాబాద్ :** మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. డీజీపీ ఎదుట 42 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 11 మంది పీఎల్‌జీఏ బెటాలియన్ సభ్యులు ఉన్నారు. బెటాలియన్ కమాండర్ సోది కేశాలు లొంగుబాటును పోలీసులు కీలకంగా భావిస్తున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలను పోలీసులకు సరెండర్ చేశారు. వీటిలో ఏకే47 సహా పలు అధునాతన ఆయుధాలున్నట్లుగా సమాచారం. లొంగిపోయిన వారిలో ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్ క్యాడర్?కు చెందిన మావోయిస్టులు ఉన్నట్లుగా తెలిసింది. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోలు తెలంగాణ పోలీసులను ఆశ్రయించి లొంగిపోయారు.మిగిలిన ఐదుగురు కూడా లొంగిపోవాలి : తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు ఉన్నారని వెల్లడించారు. అధికశాతం మంది ఛత్తీస్?గఢ్? ప్రాంతానికి చెందినవారున్నారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్యాకేజీలను అందిస్తామని శివధర్? రెడ్డి పేర్కొన్నారు. మొత్తం రూ.1.93 కోట్లను అందజేస్తున్నామని వివరించారు. జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులకు సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులను అందజేస్తామన్నారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయారని శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారని ఇప్పుడు ఇద్దరు మాత్రమే ఉన్నారన్నారు. మొత్తంగా రాష్ట్రానికి చెందిన వాళ్లు దళంలో ఇంకా ఐదుగురు మిగిలారని వారు కూడా లొంగిపోవాలని డీజీపీ పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త..

# మరోసారి డీఏ పెంపు



**హైదరాబాద్, ఏప్రిల్ 10:** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు) రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2026 క్యాలెండర్ సంవత్సరం నుంచి డీఏను 2.1 శాతం పెంచుతున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఇంతకు ముందు 50.7 శాతంగా ఉన్న డీఏను ఇప్పుడు 52.8 శాతానికి పెంచారు. పెరిగిన ఈ డీఏ జనవరి 1, 2026 నుంచి అమలులోకి వస్తుంది. గడిచిన మూడు నెలల డీఏ బకాయిలను సప్లిమెంటరీ బిల్లుల ద్వారా ఒక్కో నెలకు చెల్లించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా రూ.2.82 కోట్ల అదనపు భారం పడనుంది.గత ఏడాది జూలై 2025లో కూడా రాష్ట్ర ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచిన విషయం తెలిసిందే. 48.6 శాతం నుంచి 50.7 శాతానికి డీఏను పెంచింది సర్కార్. ప్రస్తుతం మరో 2.1 శాతం పెంపుతో డీఏ 52.8 శాతానికి చేరుకుంది. మే 2024లో ఆర్‌పీఎస్(ఫ్రూా)-2017 అమలు తర్వాత ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ బకాయిలు లేవని అధికారులు స్పష్టం చేశారు. డీఏ పెంపు సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. డీఏ పెంపుపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.ఆర్టీసీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మంత్రి పొన్నంఈ సందర్భంగా ఆర్టీసీలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై రీజియన్ మేనేజర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి ఏకైక పెండింగ్ డీఏను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జనవరి 2026 నుంచి 2.1 శాతం పెరిగిన డీఏ అమలులోకి వచ్చిందని... దీంతో సవరించిన డీఏ వల్ల 52.8 శాతానికి చేరిందన్నారు. జనవరి నుంచి ఇవ్వాల్సిన పెండింగ్ డీఏలు భవిష్యత్తులో వచ్చే మూడు నెలలకు గాను ఒక్కో నెలలో విడుదల చేయడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం.. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం కేంద్రంగా పని చేస్తోందని మంత్రి తెలిపారు. ఆర్టీసీలో కార్మికుల సంక్షేమం కోసం ఆసుపత్రుల అప్‌గ్రేడేషన్, కారుణ్య నియామకాలు, రిమూవ్ అయిన ఉద్యోగులను త్రిమెన్ కమిటీ ద్వారా తిరిగి నియామకం, కొత్త నియామకాలు, కొత్త బస్సుల కొనుగోలు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. తెలంగాణలో లైఫ్ లైన్‌గా ఉన్న ఆర్టీసీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని సూచించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పీఎన్జీ కనెక్షన్ తీసుకుంటే రూ.2,400 సబ్సిడీ



**అమరావతి:** ఇరాన్, ఇజ్రాయెల్ – అమెరికా యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్ సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. ఈ యుద్ధానికి తాత్కాలిక బ్రేక్ పడినా దాని ప్రభావం ఇప్పుడే తగ్గేలా కనిపించడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనూ కొన్ని రోజులుగా వంట గ్యాస్ సమస్య తలెత్తింది. ఈ మేరకు ఎల్పీజీ గ్యాస్ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పీఎన్జీ కనెక్షన్లు తీసుకునే దీపం-2 పథకం లబ్ధిదారులకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు.' ఆంధ్రప్రదేశ్ పీఎన్జీ సబ్వెన్షన్ స్కీమ్' పేరుతో ఏడాదికి రూ.2,400 రాయితీ ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు సీఎం చంద్రబాబు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా లబ్ధిదారుని ఖాతాలో నగదు జమ అయ్యేలా నిర్ణయం తీసుకున్నారు. వినియోగదాలను ఎల్పీజీ నుంచి పీఎన్జీకి ప్రోత్సహించేలా సబ్సిడీ విస్తరించాలని పథక రచన చేశారు.

# ఎన్నికల వేళ మోదీ గిమ్మిక్కులు

## నియోజకవర్గాల పునర్విభజనతో పెను ముప్పు



**న్యూ ఢిల్లీ :** మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం తీవ్రంగా ఖండించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసేందుకు మోదీ సర్కార్? ప్రతిపాదించిన నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. అంశంపై విపక్ష పార్టీలన్నింటితో కలిసి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందిస్తామని, అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే మోదీ ప్రభుత్వం ఏప్రిల్? 16 నుంచి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోందని ఖర్గే ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును అత్యంత వేగంగా ఆమోదించేందుకు మోదీ సర్కార్ ఆసక్తి చూపుతోందని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలు దేశ ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూసే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్'లో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ విధంగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ముందు కాంగ్రెస్ సీడబ్ల్యూసీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఇంటర్ విద్యార్థులకు అలర్ట్ ఈనెల

# 12న ఫలితాలను విడుదల



**హైదరాబాద్ :** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు ఈ నెల 12వ తేదీన విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శనివారం (ఏప్రిల్ 11) నాటికి అంతా సిద్ధం చేసుకోవాలని ప్రభుత్వం నుంచి ఇంటర్? బోర్డుకు ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వరకు జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలను బోర్డు ఆదివారం విడుదల చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు. అయితే గతంతో పోలిస్తే ఈ సారి అత్యంత వేగంగా బోర్డు ఫలితాలను విడుదల చేయనుంది. ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేసే లక్ష్యంతో మార్చి మొదటి వారం నుంచే బోర్డు పేపర్ వాల్యుయేషన్ ప్రక్రియను సైతం ప్రారంభించి వాల్యుయేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేసింది. దీంతో ఈ నెల 12న ఫలితాలు విడుదల చేయనున్నట్టు ప్రకటించింది.ఆ ప్రచారం వాస్తవం కాదు : ఇంటర్ ఫలితాలను ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం ఆలస్యం చేస్తోందంటూ సోషల్? మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని గురువారమే తెలంగాణ ఫ్యాక్ట్? చెక్? విభాగం ఖండించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఇంటర్ ఫలితాల? ప్రకటన అనేది నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందని వివరించింది. ఇంతకు ముందు ఎప్పుడూ ఏప్రిల్ మొదటి వారంలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేయలేదన్న విషయాన్ని గుర్తు చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైనప్పటి నుంచి 2025 వరకు జరిగిన ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన తేదీలను ఆధారాలుగా చూపెట్టింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ 'ఫ్యాక్ట్ చెక్' విభాగం అధికారిక సోషల్? మీడియా 'ఎక్స్'లో పోస్టు చేసింది. తాజాగా ఈనెల 12న ఫలితాల ప్రకటన ఉంటుందని అధికారికంగా ప్రకటించిందింది.పది ఫలితాలు కూడా : ఇంటర్ ఫలితాల అనంతరం పదో తరగతి పరీక్షల ఫలితాల కోసం కూడా లక్షల మంది విద్యార్థులు ఎదురు చూస్తుంటారు.

## కేసీఆర్, టి.జీవన్ రెడ్డి భేటీ.. ఆసక్తికరంగా


# తెలంగాణ రాజకీయాలు



**సిద్దిపేట:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌లో వీరిద్దరూ సమావేశం అయ్యారు. దాదాపు ఐదు గంటలపాటు వీరి మధ్య తాజా రాజకీయ పరిణామాలపై చర్చ జరిగింది. ఈ భేటీతో కారు పార్టీలో టి.జీవన్ రెడ్డి జాయిన్ కావడం లాంఛనమైంది. సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై పట్టు కోల్పోయిందని జీవన్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు పీసీసీ చెప్పినట్టైబితే పీసీసీ అమలు చేస్తోందని విమర్శించారు. త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ పెట్టి కేసీఆర్ సమక్షంలో తాను బీఆర్ఎస్‌లో చేరుతానని జీవన్ రెడ్డి చెప్పారు. పీసీసీ తప్పు చేసి ఆ నింద ఏఐసీసీ మీద వేస్తోందని మండిపడ్డారు. తనకు 14 సార్లు బి-ఫామ్ ఇచ్చారంటే అది తన సమర్థత వల్లేనని.. తాను కంటెంట్ ఉన్న నాయకుడిని కాబట్టే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని చెప్పుకొచ్చారు.అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎందుకు వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు జీవన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమనంలో పయనిస్తోందని.. కాంగ్రెస్ పోవాలి.. కేసీఆర్ రావాలి.. అని ప్రజల్లో చర్చ మొదలైందన్నారు. మిగిలిన రెండున్నరేళ్లు అయినా కాంగ్రెస్ సర్కార్ బాగా పని చేయాలని తాను కోరుకుంటున్నట్లు జీవన్ రెడ్డి చెప్పారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో

# ట్రాఫిక్ ఆంక్షలు.




**హైదరాబాద్, ఏప్రిల్ 10:** మెహిదీపట్నం రైతుబజార్, బస్ స్టాప్ ప్రాంతంలో జరుగుతున్న స్కైవాక్ () నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి, ప్రయాణీకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ వారాంతంలో ట్రాఫిక్ మళ్లింపులను అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వాహనల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఈ ఆంక్షలు 10,11 ఏప్రిల్ అర్ధరాత్రి 12 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటాయి. మాసబ్ ట్యాంక్, ఎన్ఎండిసి, ఎస్.డి కంటి ఆసుపత్రి వైపు నుంచి రేతిబౌలి-నానల్ నగర్ వైపు వెళ్లే వాహనాలను అజీజియా మసీదు వద్ద గల పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెం. 2,3 వద్ద మళ్లిస్తారు. ప్రత్యామ్నాయ మార్గంగా మళ్లించిన వాహనాలు మెరాజ్ కేఫ్ వద్ద కుడి వైపునకు తిరిగి, మెహిదీపట్నం పిల్లర్ నెం.15 వద్ద తిరిగి ప్రధాన మార్గంలోకి చేరుకోవాల్సి ఉంటుంది.ఈ మేరకు నగరవాసులకు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్ పలు సూచనలు చేశారు.

# పినపాక నూతన తాసిల్దార్ శ్రీనివాసరెడ్డిని కలిసిన.. తుడుం దెబ్బ నాయకులు

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

పినపాక: నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డిని ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలెం కోటి మాట్లాడుతూ... పినపాక మండలంలో గిరిజనుల భూముల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వివరించారు. ప్రత్యేకంగా గిరిజనేతరులు ఆక్రమించిన భూములపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఫారెస్ట్ మరియు రెవెన్యూ శాఖల మధ్య జాయింట్ సర్వేల్లో అనేక సమస్యలు ఉన్నాయని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో ప్రభుత్వ భూములను గిరిజనేతరులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణలకు వ్యతిరేకంగా పోరాడుతున్న గిరిజనులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. సివిల్ అంశాల్లో చట్టపరమైన అనుమతులు లేకుండా పోలీస్ శాఖ అధిక ఉత్సాహం ప్రదర్శిస్తోందని అన్నారు.ఏజెన్సీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో చదువుతున్న



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విజ్ఞప్తి చేశారు.మెనూ ప్రకారం ఆహారం సరఫరా జరుగుతుందో లేదో నిత్యం పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. మండలంలో జరుగుతున్న మట్టి తవ్వకాలు, అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరపాలని సూచించారు. ఈ సమస్యలన్నింటిపై నూతన తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ మండలంలోని అన్ని అంశాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తానని తెలిపారు. గిరిజనుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.అధికారులకు ప్రజల సహకారం ఉంటే మరింత సమర్థంగా పనిచేయగలమని అన్నారు.శక్తివంచన లేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణపై కలిసి పనిచేయాలని నిర్ణయించారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేత



**నమస్తే భారత్ / ఉట్నూర్ మండలం**

ఈరోజు ఉట్నూర్ మండలం కొత్తపల్లి,గ్రామపంచాయతీలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను గ్రామ సర్పంచ్. ఆర్. నర్సిములు ఉపసర్పంచ్,మమత పంచాయతీ సెక్రటరీ శివ శంకర్ ,గ్రామ పాలన అధికారి రవికుమార్ , మరియు వార్డ్ మెంబర్ల ఎన్. రాజు అరుణ, అనంతమ్మ,ఆధ్వర్యంలో చెక్కులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐ టి సి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి డిమాండ్

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్వహిస్తున్న ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికుల దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 16 రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్నారని తెలిపారు.అయితే ఐటీసీ యాజమాన్యం సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇది సరైన విధానం కాదని, వెంటనే స్పందించాలని సూచించారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఐటీసీ, పీఎస్‌పీడీ పేరుతో పంచ్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఇస్తున్న వేతనాలకు అదనంగా రూ.500 పెంచాలని కోరారు. ఆ పెంపును బేసిక్ వేతనంలో కలపాలని పేర్కొన్నారు.కాంట్రాక్ట్ కార్మికులకు మొత్తం వేతనంపై ఎటువంటి పరిమితి లేకుండా 20 శాతం బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సి-4ఎల్, బి-1ఎల్ గ్రేడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరారు.వీఆర్‌ఎస్ స్కీంను తక్షణమే అమలు చేయాలని సూచించారు.ఫైనల్ సెటిల్మెంట్‌ను పునరుద్ధరించాలని అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులను సీనియార్టీ ప్రకారం పర్మినెంట్



చేయాలని డిమాండ్ చేశారు. నెలకు 26 డ్యూటీలు ఇస్తూ వీక్లీ ఆఫ్స్‌కూ వేతనం చెల్లించాలని కోరారు. ప్లాంటేషన్ కార్మికులకు రవాణా సౌకర్యం కల్పించాలని తెలిపారు. అదేవిధంగా డిస్పెన్సరీ, అంబులెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని కూడా డిమాండ్ చేశారు. కాలనీ మెయింటెనెన్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పంచ్ కార్డులు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు.యాజమాన్యం చర్చలకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డి. సాయి తదితర కార్మికులు పాల్గొన్నారు.కార్మికులు ఐక్యంగా పోరాటాన్ని కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ జమ వివరాలు అందజేయాలి

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా డీజిఎం సివిల్ శివప్రసాద్ కి వినతిపత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు**



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ జమ వివరాలు అందజేయాలనీ కోరుతూ శుక్రవారం సాయంత్రం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా డీజిఎం సివిల్ శివప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ వివరాలకు సంబంధించి ఈ సంవత్సరం మార్చి నెలాఖరు వరకు నాలుగు సంవత్సరాల వివరాలు చిట్టీలు కాంట్రాక్టు వర్కర్లకు అందజేయాల్సి ఉందనీ పిఎఫ్ లెక్కలు చూపటంలో మణుగూరు ఏరియా ఎన్నడు ముందే ఉండేది ఈసారి ఎందుకో నాలుగు సంవత్సరాలు జాప్యం జరిగింది, దయచేసి వెంటనే ఈ సంవత్సరం మార్చి నెలాఖరు వరకు అన్ని విభాగాలు ఉద్యానవనాలు, ప్రైవేట్ సెక్యూరిటీ, ప్రైవేటు వాహన డ్రైవర్లకు సంబంధించి సీఎం పిఎఫ్ జమ వివరాల చిట్టీలు అందజేయాలన్నారు. అలాగే పర్మినెంట్ ఉద్యోగుల వలె కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పిఎఫ్ ఆన్లైన్ సేవలు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంటాక్ట్ కార్మికులు కురం నాగేశ్వరరావు, ఉప్పల శివరామకృష్ణ, ఎం సాంబయ్య, ఎం గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సాంకేతికతతో అంగన్‌వాడీ సేవల మెరుగుదల

**- అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**11,650కు పారదర్శక టెండర్ ద్వారా స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు**
**- త్వరలోనే 15 వేల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**
**సిబ్బంది సంక్షేమం, వేతనాల పెంపుపై సానుకూల నిర్ణయం త్వరలో**
**- అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క)**








**నమస్తే భారత్: ప్రతినిధి (జీఎన్ మూర్తి)**

భద్రాద్రి కొత్తగూడెం: అంగన్‌వాడీ సేవలను డిజిటల్ సాంకేతికతతో మరింత మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దానసరి అనసూయ (సీతక్క) తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మంత్రి రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఘన స్వాగతం పలికారు. ఆదివాసి సంప్రదాయ కొమ్ము నృత్యంతో మంత్రికి స్వాగతం పలికారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను మంత్రి సందర్శించారు. అంగన్‌వాడీ సిబ్బంది తయారు చేసిన ఆహార పదార్థాలు, విద్యా నమూనాలను పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

"బేటీ బచావో" పథకం కింద ఆడపిల్లల తల్లులకు హిమాలయ కిట్లు అందజేశారు. తరువాత అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ చేపట్టారు. మంత్రి మాట్లాడుతూ... జిల్లాలో పోషకాహార కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు.

స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ ద్వారా సేవల నాణ్యతను పెంచడం లక్ష్యమని తెలిపారు. పిల్లల బరువు, పోషకాహార వివరాలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారం డిజిటల్ రూపంలో నమోదు అవుతుందని చెప్పారు.

దీనివల్ల పారదర్శకత, వేగం పెరుగుతాయని వివరించారు.

స్మార్ట్‌ఫోన్‌ల కొనుగోలు పూర్తిగా పారదర్శక టెండర్ ప్రక్రియ ద్వారా జరిగిందని మంత్రి తెలిపారు.

ప్రారంభంలో ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ, పలు దఫాల టెండర్ల తర్వాత ఒక్కో ఫోన్‌ను ?11,650కు పొందామని చెప్పారు.

ప్రజల డబ్బు ఆదా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. 12 వేల భవనాల నిర్మాణం, మినీ కేంద్రాల అప్‌గ్రేడేషన్ చేపట్టినట్లు చెప్పారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద సుమారు ?8 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. జీవోకు ముందే రిటైర్ అయిన వారికి కూడా ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సిబ్బంది సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు.

వేతనాల పెంపుపై సానుకూల నిర్ణయం త్వరలో తీసుకుంటామని వెల్లడించారు. సుమారు 15 వేల అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. కేంద్రం నుంచి తక్కువ నిధులు వస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అదనపు భారాన్ని భరిస్తోందని అన్నారు.

హైదరాబాద్‌లో 275 మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని చెప్పారు.

అభివృద్ధి కోసం నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

జిల్లాను పోషకాహార లోపం లేని ప్రాంతంగా, బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి సేవలు అందించాలని సూచించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్‌లతో సేవల సామర్థ్యం పెరుగుతుందని అన్నారు.

అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవల ఆధునికీకరణలో ఇది కీలకమని పేర్కొన్నారు. కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో 1954 అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

మొత్తం 2061 కేంద్రాలు ఉండగా అన్ని కేంద్రాల్లో విద్యుదీకరణ పూర్తయిందని చెప్పారు.డేటా నిర్వహణ, సేవల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందని వివరించారు.అనంతరం మంత్రి చేతుల మీదుగా టీచర్లకు స్మార్ట్‌ఫోన్‌లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14వ తారీకున అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ములుగు జిల్లా కమిటీ ఎన్నికను విజయవంతం చేయండి

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ ఢ చిల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ములుగు**
**- జిల్లా అధ్యక్షుడు గొంది లక్ష్మణమూర్తి**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత**

ఎన్ హెచ్ ఆర్ - డబ్ల్యూ ఢ సి పి సి ఆధ్వర్యంలో మానవహక్కుల అవగాహన సదస్సు!

జాతీయ మానహక్కులు - మహిళా మరియు శిశు సంరక్షణ ఆద్వర్యంలో ఈ నెల పద్నాలుగవ తేదీన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మరియు మానవ హక్కుల అవగాహన సదస్సు మేడారంలో ఘనంగా నిర్వించనున్నామని ఎన్ హెచ్ ఆర్ డబ్ల్యు సి పి సి ములుగు జిల్లా అధ్యక్షుడు గొంది లక్ష్మణ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థ జాతీయ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అంతేకాక తెలంగాణాలోని వివిధ జిల్లాలనుండి సభ్యులు హాజరవుతారని తెలిపారు కావున జిల్లాలోని సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# శ్రీనివాస్ రెడ్డి సతీమణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

**టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**



**నమస్తే భారత్ :-కేసముద్రం** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి సతీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించగా.ఉప్పరిపల్లి లో ఆమె చిత్రపటం ఎదుట నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పిన శ్రీనివాస్ రెడ్డి డిగ్రీ, పిజి క్లాస్ మేంట్స్. టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, నున్నా అప్పారావు, రాజేందర్ రెడ్డి, జంగం రవి, వంకాయలపాటి లెనిన్ చౌదరి, వీరస్వామి, నాగారం వెంకన్న, ఉప్పరిపల్లి వెంకన్న తదితరులు. పాల్గొన్నారు

# ఫరూఖ్ నగర్ టీచర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ -1 విజయవంతం:





**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 10:** నాలుగు రోజులుగా ఫరూఖ్ నగర్ మండలంలో మండల విద్యాధికారి మనోహర్ ఆధ్వర్యంలో ఫరూఖ్ నగర్ టీచర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ -1 ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా క్యారమ్స్ పోటీలలో ప్రథమ బహుమతినిశ్రావణి, పిజిటి ఫిజిక్స్,కెజిబివి ఫరూఖ్ నగర్ ,ద్వితీయ బహుమతిని సక్కుబాయి, యూపీఎస్ ఎలికట్ట. గెలుపొందితే చెస్ పోటీలలో ప్రథమ బహుమతిని.జీవిత, ఎస్ జి టి, పి ఎస్ శేరిగూడ ద్వితీయ బహుమతిని చంద్రభాను, పి ఎస్ వీటికాలనీ పొందారు.అదేవిధంగా లింగారెడ్డి గూడ క్రీడామైదానంలో ఫరూఖ్ నగర్ మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల మధ్య క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించుకోవడం జరిగింది. అంపైర్లుగా అల్లు సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి గార్లు మరియు కామెంటర్ గా సర్ఫరాజ్ అన్వర్ వ్యవహరించారు. వ్యవహరించారు. మండలంలోని ఐదు స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు 5 టీమ్ లు గా మారి ఆడుతూ సాగిన ఫరూఖ్ నగర్ టీచర్స్ క్రికెట్ లీగ్ సీజన్ -1 ఫైనల్ మ్యాచ్ రైడర్స్ చీతాస్ టీమ్ మరియు మాన్స్టర్ వైబ్స్ టీమ్ ల మధ్య హోరాహోరీగా మ్యాచ్ కొనసాగింది.ఈ మ్యాచ్ లో రైడర్స్ చీతాస్ టీమ్ ఫైనల్ మ్యాచ్ ని 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. ప్లేయర్స్ అందరినీ మెడల్స్, నగదు బహుమతితో సత్కరించారు. రైడర్స్ టీమ్ కెప్టెన్ ఖాజా మొయినుద్దీన్, వైస్ కెప్టెన్ రవితేజ వారి టీమ్ మెంబర్స్ సమక్షంలో విన్నర్స్ ట్రోఫీని అందుకున్నారు, అదేవిధంగా రన్నర్స్ ట్రోఫీని కెప్టెన్ రాధాకృష్ణ వైస్ కెప్టెన్ గణేష్ రెడ్డి మెంబర్స్ తో కలిసి అందుకున్నారు. ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ఆఫ్ ద మ్యాచ్ శివకుమార్, ఎమ్ జె పిచటాన్ పల్లి, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ శ్రీను, పిఈర్ చటాన్ పల్లి ఎంపికయ్యారు.

# యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యం మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా జయించవచ్చు

**రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహా**







**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 10:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో హెల్త్ వీక్ లో భాగంగా శనివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవం గౌరవనీయులైన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా పాల్గొని ప్రజలు నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా ఒక సమగ్ర పరిష్కారమని అన్నారు. యోగా సాధన ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి జీవన శైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానమని, దీన్ని ప్రతిరోజూ ఆచరించడం ద్వారా శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని అన్నారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందడమే కాకుండా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ మెడికల్ , హెల్త్ శ్రీమతి క్రిస్టినా చోగ్తూ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి ,హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి జిల్లాఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్ డాక్టర్ పూనం డిపిఓ అక్రమ్ మరియు అధికారులు సిబ్బంది విద్యార్థులు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**మాటిచ్చి రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి,రేషన్ బియ్యం ఇప్పించిన ఘనత శంకరన్నదే**







**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 10:** ఎల్లుండి వస్తా రేషన్ బియ్యం ఇస్తా మాటిచ్చి రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి, రేషన్ బియ్యం ఇప్పించిన ఘనత షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి దక్కింది. రెండు రోజుల క్రితం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వరలక్ష్మి రేషన్ కార్డ్ కోసం ఎమ్మెల్యేను కోరింది. స్పందించిన ఎమ్మెల్యే ఒక్కరోజులోనే మహిళకు రేషన్ కార్డు మంజూరు చేయటంతో పాటు రేషన్ బియ్యాన్ని సైతం పంపిణీ చేశారు. రేషన్ కార్డు ఇప్పిస్తానని మహిళకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం రేషన్ కార్డు ఇప్పించారు. రేషన్ కార్డు అందజేసి సన్న బియ్యం అందించిన ఎమ్మెల్యేకు వరలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా కొత్తూరు పట్టణానికి ఎద్దుల లీలావతి గారికి కూడా హామీఇచ్చిన రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముంతాజ్ బేగం,మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కౌన్సిలర్స్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,చంద్రకళ రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచి జగన్, ఏనుగు జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, ఇందూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు ఆంజనేయులు గౌడ్,గోవింద్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్, సీనియర్ నాయకులు చిల్కామర్రి నరసింహ, నరసింహ గౌడ్,దేవేందర్ గౌడ్,రాములు గౌడ్,యువ నాయకులు శివకుమార్ గౌడ్, పెంటయ్య యాదవ్,కొండారెడ్డి సుమన్, విక్రమ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మ గౌరవ సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా లంబాడీల ఐక్య వేదిక ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్.**



**నమస్తే భారత్ :-మరిపెడ** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం లో లంబాడీల ఐక్య.వేదిక.రాష్ట్ర.విశ్వవిద్యాలయాల రాష్ట్ర కన్వీనర్ భూక్యా రాహుల్ నాయక్ ఆధ్వర్యం లో మాకుల భావసంగ్ మహారాజ్ మ్యారామా భవాని క్షేత్రం లో 15 వ తారీకున బండ్లు తిరిగే కార్యక్రమం రోజున జరిగే లంబాడీల ఆత్మ గౌరవ సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లంబాడీల ఐక్య వేదిక ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్.హాజరు.అయ్యారు,సమాజాన్ని సరి అయిన దారి లో నడపడానికి విద్యార్థులు పూనుకోవాలని మీ దగ్గర సామర్థ్యం ఉంది అని జాతి ఆనవాళ్లను తుడిచేస్తున్న కుట్రలను ఓశి గట్టి మన సమాజాన్ని సరి అయిన దారి లో నడపాలని కోరారు.మన సమాజం ఇంకా అమాయక సమాజం అని ఇంకా ఎప్పుడో పేరు మార్చి వేంకటేశ్వర స్వామి గా భావసంగ్ బావా విగ్రహం ను , అలాగే మ్యారామా భవానీ నీ మారెమ్మ గా మార్చి అమాయక లంబాడీ గిరిజనులను తప్పుదోవ పట్టించారు అని ఈ పరిస్తితి రాష్టం మొత్తం మీద అని తెలియ చేశారు.కావున లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యం లో జరిగే ఈ ఫేరీ ఉద్యమానికి విద్యార్థులు నాయకత్వం వహించాలి అని కోరారు.లింగా మసంద్ లింగ బసవేశ్వర అయ్యే.భావసంగ్ బావా వేంకటేశ్వర స్వామి అయ్యాడు అని.మ్యారమా భవానీ మారెమ్మ అయింది.కురవి వీరన్న వీర భద్రుడు అయ్యాడు.కద్తాల్ క్యాంకాళీ కద్తాల్ మైసమ్మ అయింది గోల్కొండ మ్యారామా గోల్కొండ పెద్దమ్మ తల్లి అయింది
జూబ్లీర్ గ్యాట్లీర్ మ్యారామ భవానీ జూబ్లీ పెద్దమ్మ తల్లి అయింది అని.నెమ్మికల్ దండి మ్యారమా భవానీ దండూరి మైసమ్మ అయింది అని తెలియ చేశారు.ఈ కార్య క్రమం లో బంజారా విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భాను నాయక్ మరియు లంబాడీల ఐక్య వేదిక నాయకులు సాగర్ నాయక్, వసంత నాయక్, విశాల్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నవీన్ నాయక్, రఘు నాయక్, భాను నాయక్,గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ రజబ్ అలీ సేవలను స్మరించుకుంటూ.నివాళులర్పించారు

**- సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్.రషీద్**




**నమస్తే భారత్:-మరిపెడ**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,ఆరు సార్లు సిపిఐ పార్టీ ఎమ్మెల్యేగా పనిచేసిన మహమ్మద్ రజబ్ అలీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్.రషీద్.నివాళు లర్పించారు.ఉపాధ్యాయుడిగా, జర్నలిస్టుగా ప్రజాసేవలో అజాతశత్రువుగా ఎదిగిన రజబ్ అలీ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సుజాతనగర్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు, ఖమ్మం నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారని పేర్కొన్నారు.సొంత ఇల్లు కూడా లేని పరిస్థితిలో జీవించిన ఆయన, తన మరణ సమయానికి కేవలం రూ.25 వేల బ్యాంకు బ్యాలెన్స్ మాత్రమే ఉంచి నిరాడంబర జీవనానికి నిదర్శనంగా నిలిచారని అన్నారు. ఆయన జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని ఎండి అబ్దుల్ రషీద్ పేర్కొన్నారు.ప్రజా సేవలో నిజాయితీ, నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# పేద ప్రజల కన్నీళ్లు గోస ఆవేదన అర్థ నాదాలు కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారుతోంది

**ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ తండ గ్రామస్తులు ఎంతో ఆవేదన**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పేద ప్రజలకు శాపంగా మారాయనీ వారు చెప్పిన మాటలు విని దేవానాయక్ ను కంట తడి పెట్టించాయని తెలంగాణ ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకున్నారు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఎదో వెలుగ బొడిచిందని కాదు అంటూనే తమ ఆవేదనను వ్యక్తం చేశారు పేద ప్రజలకు భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం పేదల ఇల్లు భూములు లాక్కొని వారికి నిలువ నీడ లేకుండా గోస పంచుకుంటున్నారు పేదల కన్నీళ్లు శాపాలు తగిలి నాశనమై పోయే రోజు తప్పకుండా వస్తుందని గ్రామస్తులు శపించారు అధికారం ఉన్నదని పేదలను గోసపెట్టుకోవడం సరికాదని తెలిపారు ఈ సందర్భంగా దేవానాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో ఎంతోమంది పాలన చేశారు జయలలిత లాంటి పాలకులు స్వంత మనిషి చేతిలో కుక్క చావు చచ్చారు వేల ఎకరాల భూములు బంగళాలు బంగారం వెండి ఆస్తులు అంతస్తులు అహంకారం అడుగంటి పోయింది పరుల పాలైన విషయం అందరికి తెలిసిందే అదే గతిని వీరు అనుభవిస్తారని దేవా నాయక్ జ్యోస్యం తెలిపారు పేద ప్రజలపై చూపిస్తున్న వివక్ష కు గుణ పాఠం తప్పకుండా చూపెడుతారని తెలిపారు

# మందుబాబులకు హైకోర్టు గుడ్ న్యూస్ : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే..

**న్యూఢిల్లీ:** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు అనగానే వాహనదారులకు గుర్తొచ్చేది బండి సీజింగ్. కానీ, ఇకపై ఆ ఆటలు సాగవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. మద్యం తాగి వాహనం నడిపారనే సాకుతో వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసు అధికారులకు లేదని హైకోర్టు పునరుద్ఘాటించింది. ఈ మేరకు గతంలో ఉన్న ఆదేశాలను అమలు చేయాలని పోలీసు శాఖను ఆదేశించింది.సీజింగ్ పవర్ లేదు: డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చు కానీ, వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించకూడదు.ప్రత్యామ్నాయం చూపాలి: ఒకవేళ డ్రైవర్ ఒక్కడే ఉండి, బండి నడపలేని స్థితిలో ఉంటే.. పోలీసులు వెంటనే అతని బంధువులకు లేదా స్నేహితులకు సమాచారం అందించాలి. వారు వచ్చి వాహనాన్ని తీసుకెళ్లేలా చూడాలి.లైసెన్స్ ఉన్న వ్యక్తికి అప్పగించాలి: వాహనంలో ఉన్న మరొకరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, వారు మద్యం సేవించకుండా ఉంటే.. వారికి వాహనాన్ని అప్పగించి పంపేయాలి.

చాలా సందర్భాల్లో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లలో పెట్టడం వల్ల వాహనాలు పాడవుతుయని, సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని కోర్టు అభిప్రాయపడింది. ఎవరూ లేని పక్షంలో వాహనాన్ని క్షేమంగా పార్క్ చేయించాలే తప్ప, చట్టవిరుద్ధంగా సీజ్ చేయకూడదని జస్టిస్ వేణుగోపాల్ స్పష్టం చేశారు.నిజానికి తెలంగాణలో ఈ నిబంధన ఎప్పటి నుంచో ఉంది. గతంలో కూడా హైకోర్టు ఇవే ఆదేశాలు ఇచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో పోలీసులు ఇప్పటికీ వాహనాలను సీజ్ చేస్తూనే ఉన్నారు. తాజా తీర్పుతో పోలీసులు తమ తీరు మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ పోలీసులు నిబంధనలు అతిక్రమించి బండిని సీజ్ చేస్తే.. వాహనదారులు హైకోర్టు తీర్పును కోట్ చేస్తూ న్యాయం పొందవచ్చు.



ఈ తీర్పు అంటే మందు తాగి బండి నడపమని కాదు.. తాగి దొరికితే చట్టపరమైన జరిమానా కట్టాల్సిందే, కానీ ఆ సాకుతో వాహనాన్ని లాక్కోవడం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెప్పినట్లు అర్థం చేసుకోవాలి.

# డీజీపీ ఎదుట మరో 42 మంది మావోయిస్టులు లొంగుబాటు

**హైదరాబాద్ :** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టులకు చెందిన కీలక నాయకులతో సహా మొత్తం 42 మంది మావోయిస్టులు లొంగిపోయారు. తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో 36 ఆయుధాలు, 800 గ్రాముల బంగారంతో లొంగిపోయారని పోలీసులు ప్రకటించారు. వీరంతా చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన వారని వెల్లడించారు.పీఎల్‌జీఏ బెటాలియన్ కమాండర్, డీకేఎస్‌జెడ్‌సీ సభ్యుడు సోడి మల్ల ఎలియాస్ కేషాల్, జేఎంఎండబ్ల్యూసీ డివిజనల్ కమిటీ కార్యదర్శి చాప నారాయణ అలియాస్ గజేందర్, బీకే ఎఎస్‌ఆర్ డివిజనల్ కమిటీ సభ్యుడు కడ్తి సన్నుతో లొంగిపోయారు. ఐదు ఏకే-47 రైఫిళ్లు, నాలుగు ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, మూడు ఇన్‌సాస్ రైఫిళ్లు, ఆరు 303 రైఫిళ్లు, ఒక 9ఎంఎం స్టెన్ గన్, రెండు 8 ఎంఎం రైఫిళ్లు, పది సింగిల్ షాట్ గన్స్, ఒక 9 ఎంఎం పిస్టల్, రెండు రివాల్వర్లు, 1007 తూటాలు, 800 గ్రాముల బంగారాన్ని



పోలీసులకు అప్పగించారు.42 మంది జనజీవన స్రవంతిలో కలవడం ద్వారా సీపీఐ మావోయిస్టు లోని మూడు మ్యాజిక్ వెపన్స్‌లో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగు అయిందని తెలిపారు.లొంగిన మావోయిస్టులకు కోటీ 93 లక్షల రివార్డును త్వరలో అందజేస్తామని వివరించారు.

# తెలంగాణలో ప్రతి వారం ఒక బిడ్డ ప్రభుత్వ పాఠశాలలో చనిపోతుంది : ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** అసమర్థ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతి వారం ఒక బిడ్డ చనిపోతుందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ప్రజల ఉసురు తీసుకుంటుందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి వారం ఒక ఆటో డ్రైవర్, ఆరుగురు రైతులు ఆత్మహత్య చేసుకుం టున్నారన్నారు.ప్రతి వారం 17 పాఠశాలలు మూత పడుతున్నాయి. కానీ ప్రతిరోజూ కాంగ్రెస్ పాలకులు రూ.25 కోట్లు వాళ్ల జేబుల్లో వేసుకుంటున్నారని విమర్శించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 373 ఎకరాల భూమిని నాదర్‌గుల్‌లో కబ్జా చేశారు. స్థానిక రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. అందుకే ప్రజలందరు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలిపారు.

# పెళ్లికి ఒప్పుకోలేదని హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ప్రియుడు.. యువతి ఆత్మహత్య..

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. పెళ్లికి నిరాకరించిందని ప్రియుడు ఆమెకు హెచ్ఐవీ సోకిన రక్తాన్నిఎక్కించాడు. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి ఆత్మహత్య చేసుకుంది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. జనగామ జిల్లాకు చెందిన మనోహర్ (24), తన మరదలైన 20 ఏళ్ల యువతి చిన్నప్పటి నుంచి ప్రేమించుకుంటున్నారు.రెండు కుటుంబాల అంగీకారంతో వారి వివా హం కూడా నిశ్చయమైంది. అయితే పెళ్లికి ముందు నిర్వహించిన వైద్య పరీక్షల్లో మనోహర్‌కు హెచ్ఐవీ పాజిటివ్ అని నిర్ధారణ అయింది. యువకుడి తల్లిదండ్రులు హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులు కావడంతో యువతి తండ్రి ముందు జాగ్రత్తగా యువకుడికి కూడా టెస్ట్ చేయి ంచాడు. దాంతో అతడికి కూడా హెచ్ఐవీ సోకిన విషయం వెల్లడైంది. దాంతొ యువతి కుటుంబం పెళ్లిని రద్దు చేసుకుంది.దీన్ని తట్టుకోలేకపోయిన మనోహర్.. తన ప్రియురాలిపై కక్ష పెంచుకున్నాడు. యువతికి కూడా హెచ్ఐవీ సోకితే.. ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోరని, అప్పుడు తనకే ఇచ్చి వివాహం చేస్తా రని కిరాతకంగా ఆలోచించాడు. ఈ




క్రమంలో గత నెల 11న సిరంజిలో తన రక్తాన్ని నింపుకుని యువతి ఇంటికి వెళ్లాడు. పెళ్లి చేసుకుందాం అని మరోసారి అడిగాడు. అయినా ఆమె పెళ్లికి ఒప్పుకోకపోవడంతో బలవంతంగా ఆ రక్తాన్ని సిరంజి ద్వారా ఆమె శరీరంలోకి ఎక్కించి పరారయ్యాడు.ఈ ఘటనపై బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మనోహర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. అయితే ఈ ఘటనతో తీవ్ర మానసిక వేదనకు లోనైన బీటెక్ విద్యార్థిని.. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.

పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాకతీయ యూనివర్సిటీలో మళ్లీ ఓఎస్డీ రగడ.. ఒకే సామాజిక వర్గానికి పదవులు కట్టబెట్టడంపై సర్వత్రా విమర్శలు

**హనుమకొండ :** కాకతీయ యూనివర్సిటీలో మళ్లీ ఓఎస్డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) పోస్టుపై వ్యతిరేక పవనాలు వినిపిస్తున్నాయి. లేని పోస్టును కొత్తగా క్రియేట్ చేసి ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు రేకెత్తుతున్నాయి. కేయూలో ఓఎస్డీ పదవీ ఆది నుంచి ఆటంకంగా మారింది. అప్పటికీ ఇప్పుడు ఏమీ మారలేదని కేవలం పేరు మాత్రమే మారిందని అప్పుడు మల్లారెడ్డి ఇప్పుడు వెంకట్రామిరెడ్డి అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికార దాహానికి పైరవీలు తోడైతే పరిపాలన అధికారులు దాసోహం అవ్వాల్సిందే అనడానికి కేయూలో ఓఎస్డీ పదవీ పెద్ద దుమారం లేపింది.

కాకతీయ యూనివర్సిటీ చరిత్రలోనే ఎన్నడూలేని పోస్టును తీసుకువచ్చి ప్రొఫెసర్ మల్లారెడ్డిని రెండో అంతస్థు భవనంలో ప్రత్యేకంగా కుర్చీవేసి కూర్చోబెట్టడంపై సర్వత్రా విమర్శలు రావడంతో అప్పటి నుంచి ఆ కుర్చీలో కూర్చోలేదు. ఇప్పటికే అనేక అవినీతి అక్రమాలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రొఫెసర్ పెరటి మల్లారెడ్డి అర్హత లేకున్నా కూడా కాకతీయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమించారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఆయనకే ఓఎస్డీ పోస్టు కట్టబెట్టడంపై ప్రొఫెసర్లు, విద్యార్థిసంఘాలు, ఉద్యోగులు సైతం భగ్గుమన్నారు. కాకతీయ యూనివర్సిటీలో రెడ్డి ప్రొఫెసర్ల పెత్తనం నడుస్తుందని ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ,



మైనార్టీలకు రావాల్సిన పదవులను రెడ్డిలకే ఇవ్వడంపై మండిపడుతున్నారు.

కేయూలో సొంతంగా ఓఎస్డీ పదవీ సృష్టించి ఉన్నవారికే రెండు, మూడు పదవులు కట్టబెడుతున్నారని ప్రొఫెసర్లు, మేధావులు, విద్యార్థిసంఘాల నాయకులు మండిపడుతున్నారు. అందరూ వ్యతిరేకిస్తున్నా కావాలని వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి వెంకట్రామిరెడ్డికి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓఎస్డీ పోస్టు క్రియేట్ చేసి పదవీ ఇవ్వడం మోసమని, న్యాయ నిపుణులకు ఇవ్వాల్సిన పదవి మళ్లీ రెడ్డికి కేటాయించడంపై విమర్శలు వచ్చాయి.ఒక్కో ప్రొఫెసర్‌కు రెండు, మూడు పోస్టులు. .కాకతీయ యూనివర్సిటీని ప్రక్షాళన చేస్తానని సభలో ప్రగాల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నోటి మాటగానే మిగిలిపోయానే విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వేయ్యికండ్లతో నడిపిస్తున్నారు.

# ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం రైతుల కాళ్లు మొక్కడానికి సిద్ధపడ్డా : నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్ :** ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతా అని విజ్ఞప్తి చేసనట్లు మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాలమూరు -- రంగారెడ్డిలో భాగమైన ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం నేనొక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు. ప్రతిసారి వెళ్లి రైతులతో ఓపికతో కూర్చొని రైతులకు నచ్చజెప్పాను. ఒక్కో సందర్భంలో రాత్రి 10 అయ్యేది అన్నారు.

వలస పోయిన పాలమూరుకు నీళ్లు వస్తే బాగుపడుద్దని, రైతులకు విజ్ఞప్తి చేసి కాళ్లు



మొక్కుతానని విజ్ఞప్తి చేసి భూసేకరణ చేయించానని పేర్కొన్నారు.అంత ఓపికగా కూర్చుంటే రైతులు భూములు ఇచ్చారు. అది వదిలేసి నేను భూములు తీసుకుంటా రైతులు ఏంత? వాళ్లు కూర్చొని ఏం చేస్తారు .

# పాత పథకానికి కొత్త మెరుగులు.. ఇది ఎమ్మెల్యే కడియం శ్రీహరి మార్క్ అభివృద్ధి

**లింగాల గణపురం :** జనగామ జిల్లా లింగాల గణపురం మండలం పటేల్ గూడెంలో కడియం శ్రీహరి ప్రారంభించిన పథకం విమర్శలకు తావిస్తోంది. గతంలో ప్రారంభించిన పథకానికే మెరుగులు దిద్ది పాత శిలాఫలకం కనిపించకుండా కొత్తగా కడియం ప్రారంభిస్తున్నట్టు శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పటేల్ గూడెంలో స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యేగా డాక్టర్ తాటికొండ రాజయ్య ఉన్నప్పుడు ఆ గ్రామానికి వాటర్ ప్లాంట్ మంజూరు అయింది. పథకం పూర్తి కాగానే అప్పటి ఎమ్మెల్యే రాజయ్య పథకాన్ని ప్రారం భించారు.దానికి సంబంధించిన శిలాఫలకాన్ని సైతం వేశారు. అదే పథకానికి కడియా శ్రీహరి రెండు లక్షల



రూపాయలు మంజూరు చేయించి కొత్తగా మెరుగులు దిద్దించారు. పాత శిలాఫలకం కనిపించకుండా ఆ శిలాఫలకం పైనే కొత్తగా కడియం శ్రీహరి ప్రారంభిస్తున్నట్లు శిలాఫలకాన్ని వేయించారు. నియోజవర్గానికి తాను అభివృద్ధి ప్రదాతను అని పదేపదే ప్రకటిoచుకుంటున్న కడియం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త, భారీ ప్రయోజనం..

**హైదరాబాద్ :** ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మిక సంఘాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదే సమయం లో ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఉద్యోగులకు డీఏ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అదే విధంగా ఉద్యో గులకు రూ 10 లక్షల జీవిత భీమా సదుపాయం కల్పిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. దీని ద్వారా ఉద్యోగులకు ప్రయోజనం దక్కనుంది.

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ఈ క్యాలెండర్ సంవత్సరం (2026) నుండి 2.1% ణూ పెంపు పైన ప్రభుత్వం ప్రకటన చేసింది. ఇంతకు ముందు 50.7% ణూ ఉండగా, ఇపుడు దాన్ని 52.8% కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన ణూ జనవరి 1, 2026 నుండి అమలు కానుంది. గడిచిన మూడు నెలలకు గాను ఒక్కోనెలలో సప్లిమెంటరీ బిల్స్ ద్వారా చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెరిగిన డీఏ ద్వారా ఆర్టీసీ పై ప్రతి నెల 2.82 కోట్ల రూపాయల అదనపు భారం పడనుందని అధికారులు వెల్లడించారు. చివరగా జూలై 2025 లో కూడా 2.1% ణూ పెంచిన రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు జూలై 2025 లో 48.6% నుండి 50.7% నికి పెంచుతూ నిర్ణయించింది. ప్రస్తుతం పెరిగిన 2.1 శాతం డీఏ తో 52.8 % కి చేరింది. మే 2024 లో ဌూ - 2017 అమలు తరువాత ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలు లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఆర్టీసీ లో పెండింగ్ పనులు అభివృద్ధి కార్యక్రమాలపై పలు రీజియన్ లో ఆర్ ఎం లతో సమావేశాన్ని



నిర్వహించి పెండింగ్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. జనవరి 2026 నుండి 2.1 శాతం పెరిగిన డీఏ అమలులోకి వచ్చింది... దీంతో సవరించిన డీఏ వల్ల 52.8 శాతానికి చేరింది. జనవరి నుండి ఇవ్వాల్సిన పెండింగ్ డీఏ లు భవిష్యత్ లో వచ్చే మూడు నెలలకు గాను ఒక్కో నెలలో విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. కాగా.. తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఖదీ×) ఒక అద్భుతమైన శుభవార్త అందించింది. ఇప్పటివరకు తమ బ్యాంకులో శాలరీ అకౌంట్ ఉన్న సిబ్బందికి కేవలం ప్రమాదవశాత్తు మరణిస్తేనే బీమా వర్తించేది, కానీ ఇకపై సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తూ బ్యాంక్ కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 38 వేల మందికి పైగా ఉద్యోగుల కుటుంబాలకు సామాజిక భద్రత లభించనుంది. ఈ బీమా సౌకర్యం 2026, ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది.

# ఉద్యోగుల బకాయిలు రూ 2, 150 కోట్ల చెల్లింపు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల జీవితాల తో చెలగాటం ఆడవద్దని రాష్ట్ర ఆర్థిక శాఖను హైకోర్టు హెచ్చరించింది. వారికి సంబంధించిన రిటైర్‌మెంట్ ప్రయోజనాల బకాయిలనే అడుగుతున్నారని వ్యాఖ్యానించింది. విచారణను జూన్ 10కి వాయిదా వేస్తున్నామని.. అప్పటివరకు తమకు బకాయిలు రాలేదని ఏ ఒక్కరూ చెప్పకూడ దని తెలిపింది. ఈ ఆదేశాలు అమలు కాకపోతే ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తా నియా తమ ఎదుట ప్రత్యక్షంగా హాజరై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపు పైన హైకోర్టు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు



ఇచ్చింది. రిటైర్డ్ ఉద్యోగులు చాలా సున్నితంగా ఉంటారని, వాళ్లు ప్రభుత్వ సొమ్ము అడగడం లేదని, వారికి సంబంధించిన రిటైర్‌మెంట్ ప్రయోజనాల బకాయిలనే అడుగుతున్నారని వ్యాఖ్యా నించింది. తమకు రావాల్సిన రిటైర్మెంట్ ప్రయోజనాలను ప్రభుత్వం చెల్లించడం లేదంటూ వివిధ శాల నుంచి రిటైర్ అయిన పోలీసులు, టీచర్లు, ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. వీటిపై గతంలో విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం.. ఏప్రిల్ 9 నాటికి మొత్తం బకాయిలు చెల్లించాలని, లేకపోతే ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ప్రత్యక్షంగా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా గురువారం ఈ పిటిషన్లు మళ్లీ విచారణకు వచ్చాయి. విచారణ జాబితాలో మొత్తం 754 పిటిషన్లు ఉన్నాయని.. ఇందులో 737 పిటిషన్లలో ఉన్న దాదాపు 4 వేల మందికి చెల్లించామన్నారు. టోకెన్ నెంబర్ల విషయంలో సాంకేతిక సమస్యలున్న 400 మందికి మాత్రమే నిధులు విడుదల కాలేదని తెలిపారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేశామన్నారు.

జూన్ 10వ తేదీ లోగా చెల్లించాలని ఆదేశాలు కాగా, ఈ వాదనలను పిటిషనర్ల న్యాయ వాదులు వ్యతిరేకించారు. క్లయింట్లతో మాటడామని.. నిధులు రాలేదని.. ప్రస్తుతం విచారణ జాబితాలో 754 పిటిషన్లలో కేవలం 221 పిటిషన్లలో మాత్రమే బకాయిలు విడుదల య్యాయని పేర్కొన్నారు. ఈ వాదనను ప్రభుత్వ న్యాయవాది వ్యతిరేకించారు. తన వద్ద ట్రెజరీ విభాగం అందజేసిన నివేదిక ఉందని, కావాలంటే తనిఖీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. కొంతమందికి ఇంకా రిటైర్‌మెంట్ ప్రయోజనాల బకాయిలు రాలేదు.. అంటున్నారు కాబట్టి.. 221 పిటిషన్లు పోగా మిగిలిన పిటిషన్లలో ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ఇంటర్ ఫలితాల ముహూర్తం ప్రకటించిన బోర్డు, ఈ సారి ప్రత్యేకంగా

**హైదరాబాద్ :** ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్. ఫలితాల డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఇంటర్ బోర్డు అధికారులు ఈ సారి వీలైనంత త్వరగా ఫలితాలు ప్రకటించాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా పరీక్ష లు పూర్తయిన వెంటనే వాల్యుయేషన్ ప్రారంభించారు. నిర్ణీత సమయంలోనే పూర్తి చేసారు. కాగా, ఫలితాల తేదీల పైన భిన్న వాదనలు వచ్చాయి. వీటి పైన ఇంటర్ బోర్డు స్పష్టత ఇచ్చింది. ఇక.. ఇప్పుడు అధికారికంగా ఫలితాల వెల్లడి పైన స్పష్టత వచ్చింది. ఫలితాలు ప్రకటించే సమయం లోనే మార్కులు అధికారికంగా అందుబాటులో ఉంచనున్నారు.ఇంటర్ పరీక్షా ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. ఒక వేళ రేపు



సాధ్యం కాకుంటే ఒక రోజు ఆలస్యంగా ఆదివారం ఫలితాలను విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందు కోసం తుది కసరత్తు జరుగుతోంది. తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 25న ప్రారంభమైన ఈ పరీక్షలు మార్చి 18తో ముగిశాయి.

# భారీ ఈదురు గాలులు, పిడుగులతో వర్షాలు ఈ జిల్లాలకు తాజా అలర్ట్



**అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం భిన్నంగా ఉంది. ఒక వైపు ఎండల తీవ్రత పెరుగ ుతుండగా.. మరో వైపు అకాల వర్షాలు పలు జిల్లాల్లో కొనసాగుతున్నాయి. రానున్న రెండు రోజుల్లో ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని ఏపీ విపత్తుల శాఖ అంచనా వేస్తోంది. తాజాగా మా రుతున్న వాతావరణంలో పిడుగు పాటు పైన అప్రమత్తం చేసింది. అదే విధంగా రాబోయే మూడు గంటల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.ఏపీ, తెలంగాణలో వాతావరణంలో కొత్త మార్పులు వస్తున్నాయి. ఎండలు తారెత్తిస్తున్న సమయం లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం కొనసా గతున్న ద్రోణి కారణంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాతావరణం మారే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు సూచిం చారు. ఉత్తరాంధ్ర, మన్యం జిల్లాల్లో పిడుగు లతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రాగల మూడు గంటల్లో ప్రధానంగా విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడిం చారు. పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే వీలుందని చెప్పుకొచ్చారు.విపత్తుల నిర్వహణ శాఖ సూచనలువాతావరణంలో మార్పులు గమనించిన వెంటనే అప్రమత్తమవ్వడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను అడ్డుకోవచ్చని తెలిపారు. రైతులు, కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో ఉండే వారు వాతావరణ శాఖ ఇచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కోరారు. పిడుగులు, ఈదురు గాలుల సమయంలో ప్రమాదాలను నివారించడానికి వర్షం లేదా పిడుగులు పడుతున్నప్పుడు బయట తిరగవద్దని సూచించారు. పిడుగులు పడే సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. పొలాల్లో ఉన్నవారు కూడా వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, చెప్పారు.

# శ్రీకాకుళం-తిరుపతి కొత్త వీక్లీ ఎక్స్ ప్రెస్-టైమింగ్స్, స్టాప్ లు ఖరారు..



**శ్రీకాకుళం :** శ్రీకాకుళం వాసులకు రైల్వే తాజాగా శుభవార్త చెప్పింది. ముఖ్యంగా శ్రీకాకుళం నుంచి నేరుగా తిరుపతికి వెళ్లే ప్రయాణికుల కోసం వారానికోసారి రాకపోకలు సాగించే హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ ను ప్రారంభించబోతోంది. కేంద్రం ఈ మేరకు అంగీకారం తెలిపిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తాజాగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ఈ రైలు ఎప్పుడు ప్రారంభం కానుంది, ఏయే స్టాప్ లలో ఆగబోతోంది, కోచ్ లు, ఇతర వివరాలను వెల్లడించింది.శ్రీకాకుళం వాసులు తిరుపతి వెళ్లాలంటే విశాఖ వరకూ వచ్చి అక్కడి నుంచి మరో రైలు ఎక్కాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం నుంచి తిరుపతికి కొత్తగా హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ రైలును రైల్వే శాఖ ప్రవేశపెడుతోంది. ఈ రైలు శ్రీకాకుళం నుంచి బయలుదేరి తిరుపతికి చేరుకోనుంది. అయితే ఇది వారానికోసారి మాత్రమే రాకపోకలు సాగించనుంది. శ్రీకాకుళం నుంచి తిరుపతికి ఓ రైలు, మళ్లీ తిరుపతి నుంచి శ్రీకాకుళానికి మరో రైలు రాకపోకలు సాగిస్తాయి.శ్రీకాకుళం రోడ్ నుంచి తిరుపతికి వెళ్లే హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 17440 ఏప్రిల్ 13న ప్రారంభం కానుంది. ఇది శ్రీకాకుళం రోడ్డులో ప్రతీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరుతుంది. అక్కడి నుంచి చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి, దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా తిరుపతికి మంగళవారం ఉదయం 8 గంటలకు చేరుకుంటుంది.
అలాగే తిరుపతి నుంచి హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ రైలు నంబర్ 17439 ఏప్రిల్ 19న ప్రారంభం కానుంది. ఈ రైలు ప్రతీ ఆదివారం సాయంత్రం 4.55కు తిరుపతిలో బయలుదేరుతుంది. అక్కడి నుంచి రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్ల కోట, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి మీదుగా శ్రీకాకుళం రోడ్ స్టేషన్ కు సోమవారం మధ్యాహ్నం 12.30కు చేరుకుంటుంది. ఈ రెండు రైళ్లలోనూ థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్ కోచ్ లు మాత్రమే ఉంటాయి.

# రెండు జిల్లాల్లో సెలవు ప్రకటించిన ప్రభుత్వం..



**అమరావతి:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు జిల్లాల్లో ప్రత్యేకంగా సెలవు ప్రకటించింది. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే కేరళ, పుదుచ్చేరీ, అస్సాంలో పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. ఈ నెల 23న తమిళనాడు, పశ్చిమ బెంగాల్ లో తొలి విడత ఎన్నికల నిర్వహణకు కసరత్తు జరగుతోంది. ఈ సమయంలో రెండు జిల్లాలకు సంబంధించి.. ఓటు హక్కు కలిగిన వారికి సెలవు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ ప్రభుత్వం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని తమిళనాడులో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులకు ఈ నెల 23న అధికారికంగా సెలవు మంజూరు చేసింది. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున పెయిడ్ హాలిడే ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి.తమిళనాడు ఎన్నికల వేళ ప్రత్యేక సెలవుతమిళనాడు ఓటర్ల కోసం 23న ప్రత్యేక సెలవు వర్తించనుంది. ఇక్కడ ఉద్యోగాలు చేస్తున్నా.. సొంత ప్రాంతంలో ఉన్న ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెసులు బాటు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశంగా అధికారులు చెబుతున్నారు. ఈ రెండు జిల్లాల్లో అర్హులైన ఓటర్లకు సెలవు మంజూరు చేసారు. ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఉద్యోగికి సెలవు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఇక.. ప్రభుత్వ విద్య సంస్థలకు ఈ నెల 23 నుంచి
వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి.

# జగన్ ను సీఎం చేసేందుకు సంతకం పెట్టా.. కానీ కన్నా షాకింగ్..



**అమరావతి:** ఏపీలో నిన్న దివంగత సీఎం వైఎస్సార్ పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్సీపీ నేత లకు కౌంటర్ ఇచ్చే క్రమంలో వైఎస్ పై మంత్రి అచ్చెన్నాయుడు షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. వైఎస్ చనిపోయినప్పుడు ఆయన విదేశాల్లో ఉన్నారని, ఆయన స్థానంలో సీఎం అయ్యే ందుకు సంతకాల సేకరణ చేపట్టారని, ఈ విషయం తనకు బొత్స సత్యనారాయణ చెప్పా లంటూ అచ్చెన్న చేసిన వ్యాఖ్యలు కలకలం రేపా యి. వీటిని వెంటనే బొత్స ఖండించారు. ఈ సందర్భంగా బొత్స ఈ వ్యవహారంలోకి మరో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ లాగారు.వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ను సీఎం చేయాలని తాను సంతకం చేయలేదని, అయితే అప్పుడు సంతకాలు చేసిన వారిలో క న్నా లక్ష్మీనారాయణ, రఘువీరారెడ్డి వంటి మాజీ మంత్రులు ఉన్నారని బొత్స తెలిపారు. దీనిపై ఇవాళ బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ స్పం దించారు. జగన్‌ను సీఎంను చేయాలని సం తకాల సేకరణ తానేతే చేయలేదని కన్నా తెలి పారు. వైఎస్ మీద ఉన్న గౌరవంతో, సంతకం మాత్రమే పెట్టానన్నారు.జగన్ ఇలాంటి వాడని అప్పుడు తమకు తెలియదన్నారు. జగన్ సీఎం అయిన 3 నెలలకే.. ఇది రాక్షస పాలన అని చెప్పింది తానే అని కన్నా గుర్తుచేశారు. అలాగే బొత్స ఎందుకు ఎమోషనల్ అయ్యారో ఆయన్నే అడ గాలన్నారు. దీంతో సంతకాల సేకరణ చేసింది ఎవరన్న ప్రశ్న అలాగే ఉండిపోయింది. దీనిపై బొత్స ప్రస్తావించిన మరో మాజీ మంత్రి రఘువీరారెడ్డి అయినా సమాధానం చెప్తారో లేదో చూడాల్సి ఉంది.

# హైదరాబాద్ - విజయవాడ మధ్య 'ఫ్లై 91' విమాన సర్వీసులు, గల్ఫ్ కు ప్రత్యేకంగా..

**విజయవాడ:** హైదరాబాద్ - విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై 91 తన నూతన సర్వీసులను తెలుగు రాష్ట్రాల మధ్య అధికారికంగా ప్రారం భించింది. ఫ్లై 91 సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. అదే విధంగా పశ్చిమాసియాలో యుద్ధంతో గల్ఫ్‌లో చిక్కుకుపోయిన తెలుగువారు స్వదేశానికి రావడానికి కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్లై 91 కొత్త సర్వీసులను మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.
ఫ్లై 91 విమాన సర్వీసులను కేంద్ర విమా నయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ఈ సర్వీసును ఈరోజు ప్రారంభించారు. తక్కువ ధరలో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. దేశవ్యాప్తంగా టైర్-2, టైర్-3 నగరాలను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడం ద్వారా సామాన్యులు కూడా విమానం ఎక్కాలన్న ప్రధాన మంత్రి కల నిజమవుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. విజయవాడ - హైద రాబాద్ మధ్య రద్దీ దృష్ట్యా ఈ సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రోడ్డు మార్గంలో సుమారు 5 నుంచి 6 గంటల సమయం పట్టే ప్రయాణం, విమానం ద్వారా కేవలం 50 నిమిషాల నుంచి గంటలో పూర్తవుతుంది. హైదరాబాద్‌లో ఐటీ రంగం, విజయవాడలో వ్యాపార రంగాలు బలంగా ఉన్న నేపథ్యంలో, ఈ విమాన సర్వీస్ వ్యాపారవేత్తలకు ప్రయోజనకరంగా మార నుంది.గల్ఫ్ దేశాలకు ప్రత్యేక విమాన సర్వీసులుఫ్లై 91 అనేది గోవా కేంద్రంగా




పనిచేస్తున్న ఒక ప్రాంతీయ విమానయాన సంస్థ. ఇది ప్రధానంగా తక్కువ దూరం ఉండే నగరాల మధ్య సర్వీసులను నడుపుతోంది. తెలుగు రాష్ట్రాల్లో తమ నెట్‌వర్క్‌ను పెంచుకోవడం ద్వారా ప్రయాణికులకు మరిన్నిసౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. కాగా.. పశ్చిమాసియాలో యుద్ధంతో గల్ఫ్‌లో చిక్కుకుపోయిన తెలుగువారు స్వదేశానికి రావడానికి కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. యుద్ధానికి రెండు వారాల పాటు విరామం లభించడంతో సౌదీ అరేబియాలోని దమ్మామ్ నుంచి, విజయవాడ మధ్య రిలీఫ్ ఫ్లైట్స్ నడపడానికి జజీరా ఎయిల్‌లైన్స్ సిద్ధమైంది. ఈనెల 13 నుంచి 29 వరకు ఆ ప్రత్యేక సర్వీసులు నడపనుంది. ఈ మేరకు విజయవాడ విమానాశ్రయ అధికారులకు సమాచారం ఇవ్వటంతో పాటు స్లాట్‌ను బుక్ చేసుకుంది. సోమ, బుధ, శుక్రవారాల్లో ఆ విమానాలు నడుస్తాయి. ఎయిర్‌పోర్టు అధికారులకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం విజయవాడ, దమ్మామ్‌ల మధ్యనే విమానాలు నడు యి. దమ్మామ్‌కు చేరాక అక్కడి నుంచి కువైట్‌కు కూడా
ఈ సర్వీసులు వెళ్లనున్నాయి.

# వైఎస్ఆర్ మృతిపై బొత్స కన్నీరు పెట్టారు కానీ జగన్ పాత్రను ఖండించ లేదు: సోమిరెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్10:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వీకెండ్ కథనంపై వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరుపై టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నెల్లూరులో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ నేతలు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అంబటి రాంబాబు, పేర్ని నాని తదితరులు వాడిన భాష కంటే ఎండీ వేమూరి రాధాకృష్ణ వాడిన భాష పెద్దదేమి కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ నేతలు ఉత్తర కొరియా అనుకుంటున్నట్లు ఉన్నా రని వ్యంగ్యంగా అన్నారు. మగాళ్లు అయితే రండి అంటూ సవాల్ విసిరిన మాజీ మంత్రి కాకాణి.. చింతామణిలో ఎందుకు దాకున్నట్లు అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. రామోజీ రావు, రాధాకృష్ణ మీద కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వైసీపీ నేతలపై మండిపడ్డారు.టీడీపీ వాళ్లకి క్రమశిక్షణ ఉందన్నారు. వైసీపీ నేతల లాగా తమకు మా ట్లాడడం రాదని చెప్పారు. హైకోర్టు తీర్పు వైసీపీకి చెంపపెట్టు అని ఈ సందర్భంగా సర్వే పల్లి ఎమ్మెల్యే గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హ యాంలో చేశారు.

# వైసీపీ నేతలది గుంట నక్కల రాజకీయం: కేంద్ర మంత్రి రామ్మోహన్



**శ్రీకాకుళం:** శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధా రితమని, జిల్లా ప్రజలకు సాగునీటి భద్రత కల్పి ంచాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వం శధార నీటిని సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాలని పూనుకున్నట్లు ఆయన చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాకుళంలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేశారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. 2010లో వంశధార ట్రిబ్యునల్ ఏర్పాటు అయ్యి ందని.. అప్పటి నుంచి నేరడి బ్యారేజ్ విష యం లో ఒడిశాతో ఉన్న సమస్యను పరిష్క రించ ేందుకు కృషి చేసినట్లు ఆయన చెప్పారు .2024లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన ్వయంతో నేరడి బ్యారేజ్ సమస్యపై దృష్టి పెటా ్టమని ఈ సందర్భంగా రామ్మోహన్ చెప్పుకొచ్చారు. ఒడిశాలోనూ బీజేపీ ప్రభుత్వం రావటంతో సమస్య పరిష్కారానికి మార్గం సుగమం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. వంశధార ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్ తెచ్చుకున్నామని.. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమై ందని తెలిపారు. దీనిపై వైసీపీ నేతలు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అయినా తన మొదటి ప్రాధాన్యత చేశారు.

# దంచి కొడుతున్న ఎండల వేళ భారీ వర్షాలు, ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరికలు..

**అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి. ఒకవైపు ఎండలు తీవ్రంగా మండుతుండగా, మరోవైపు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరి స్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వేడి గాలులు వీచే అవకాశం ఉంది. అదే సమయంలో రాయల సీమ ప్రాంతంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఉపరితల ద్రోణి కారణంగా పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఏపీ, తెలంగాణలో తీవ్రమైన వేడి గాలులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా విజయనగరం జిల్లాలోని బాడంగి, బొబ్బిలి, తెర్లాం, వంగర ప్రాంతాలు, అలాగే పార్వతీపురం జిల్లాలోని పలు మండలాల్లో వడగాలులు తీవ్రంగా వీచే అవకాశముందని హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లే వారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తు న్నారు. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా మన్నార్ వరకు ఈ ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో విశాఖ పట్నం, అనకాపల్లి,



కాకినాడ, కోనసీమ, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏప్రిల్ ఆరంభం లోనే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొ డుతు న్నాయి.మారుతున్న వాతావరణం.. తాజా హెచ్చరికలుతెల ంగాణలోని దాదాపు 20 జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఆయా జిల్లాలకు హైదరాబాద్ వాతా వరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.వచ్చే మూడ్రోజులు ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరుగుతాయని వెల్లడి ంచింది. గతేడాదితో పోలిస్తే ఈ సారి అన్ని జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు పేర్కొంది. ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం లో అత్య ధికంగా 41.6 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో 41.5 డిగ్రీలు, నల్ల గొండ జిల్లా వెల్లడించింది.

# మూడు జోన్లుగా తిరుమల



**తిరుమల :** తిరుమలలో భక్తుల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు టీటీడీ పెద్ద పీట వేస్తోంది. రోజుకు సగటున 80,000 నుండి లక్ష మంది భక్తులు సందర్శిస్తున్న నేపథ్య ంలో సుమారు 4.5 చదరపు కిలోమీటర్ల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనులు సమ ర్థంగా కొనసాగిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణను మెరు గుపరచడానికి తిరుమలను మూడు జోన్లుగా, ఏడు వార్డులుగా విభజించింది. దీని ఆధారంగా ఎప్పటికప్పుడు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తోంది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో ఇప్పటికే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. అలాగే డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లను నియంత్రించి నో స్టాక్- నో గోడౌన్ లైసెన్సులను జారీ చేస్తోంది. వార్డు 1లో శ్రీవారి ఆలయం పరిధిలో విభాగ సిబ్బంది ప్రత్యక్షంగా పనిచేస్తుండగా, వార్డు-2 నుండి 7 వరకు పారిశుద్ధ్య పనులు మూడు కాంట్రాక్ట్ సంస్థలకు అప్పగించింది. తిరుమలలో చెత్త సేకరణకు తొమ్మిది టిప్పర్లు పనిచేస్తున్నాయి.రోజుకు సుమారు 45 ట్రిప్పుల మేర సుమారు 3,056 బిన్స్ నుండి చెత్త సేకరణ జరుగ ుతోంది. అన్ని వాహనాలు కలిపి రోజుకు సుమారు 400 కిలోమీటర్ల మేర ప్రయా ణిస్తున్నాయి. గత ఏడాది 16,689.04 మెట్రిక్ టన్నుల బయోడిగ్రేడబుల్, 8,221.97 మెట్రిక్ టన్నుల నాన్ బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను సేకరించారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం వార్డు వారీగా విస్తృతంగా మరుగుదొడ్ల బ్లాకులు ఏర్పాటు చేశారు.తి రుమలలో భక్తుల రద్దీ చేస్తోంది.

# ఆన్‌లైన్ ఫ్రెండ్ కదా అని ఇంటికి పిలిస్తే కాళ్లు, చేతులు కట్టేసి రేప్.. మాచర్ల ప్రభుత్వ ఉద్యోగిని అత్యాచారం కేసులో ట్విస్ట్



**అమరావతి:** మాచర్లలో ప్రభుత్వ ఉద్యోగినిపై అత్యాచారం కేసులో భారీ ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. ఉద్యోగినిని రేప్ చేసిన వ్యక్తి ఆమె ప్రియుడే అని.. వాళ్లిద్దరికీ స్నాప్‌చాట్ ద్వారా పరిచ యమైందని పోలీసుల విచారణలో వెల్లడైంది.పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన మహిళ ఈ నెల 2వ తేదీన తనపై అత్యాచారం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసును దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం సాయంతో నిందితుడిని రాజుపాలెం మండలానికి చెందిన నామాల శ్రీనివాస్‌గా గుర్తి ంచారు. బాధిత మహిళకు అతను స్నాప్‌చాట్ ద్వారా పరిచయమైందని గుర్తి ంచారు.కాగా బా ధిత మహిళ మాచర్ల ప్రభుత్వ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్‌గా పనిచేస్తున్నది. ఆమెకు గతంలో ఇద్దరితో వివాహం కాగా, విడాకులు తీసుకుని ప్రస్తుతం ఒంటరిగా ఉంటుంది. ఈ క్రమంలోనే స్నాప్‌చాట్‌లో పరిచయమైన శ్రీనివాస్‌తో చాటింగ్ చేసేది. ఈ నెల 2వ తేదీన గూగుల్ మ్యాప్స్ లొకేషన్ పంపించి, ఇంటికి రమ్మని పిలిచింది. ఇంటికి వెళ్లిన శ్రీని వాస్.. మహిళను బలవంతం చేయబో యాడు. కానీ అందుకు ఆమె నిరాకరించింది. దీంతో నిందితుడు విచక్షణ మరిచి ప్రవర్తించగా.. మహిళ తీవ్రంగా ప్రతిఘటించింది. దీంతో మహిళను వివస్త్రను చేసి కాళ్లు, చేతులు కట్టేసి అత్యాచారం చేసి పారిపోయాడు.పరిచయస్తుడే అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసులకు నిజం చెప్పకుండా.. గుర్తు తెలియని వ్యక్తి నీరు తాగడానికి వచ్చి తనపై దాడికి పాల్పడి, అత్యాచారం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసిందని ఎస్పీ కృష్ణారావు తెలిపారు. అయితే బాధితురాలి సేకరించారు.

# లెబనాన్‌పై దాడులు.. పెద్దఎత్తున పౌరుల మరణాలపై భారత్ ఆందోళన

**న్యూఢిల్లీ:** లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నట్టు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉద్రిక్తలు తగ్గించి సంయమనం పాటించాలని కోరింది. అంతర్జాతీయ చట్టాల గౌరవం, పౌరుల రక్షణ అత్యంత ముఖ్యమని స్పష్టం చేసింది.అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. లెబనాన్ ఈ ఒప్పందం పరిధిలోకి రాదని ఇజ్రాయెల్ వాదిస్తోంది. లెబనాన్‌పై దాడులు ఆపకుంటే అమెరికాతో శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరిస్తోంది.శాంతి, సుస్థిరతకు భంగం: ఎంఈఏ'లెబనాన్‌పై దాడుల్లో




పెద్దసంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. యూఎన ఐఎఫ్ఐఎల్‌కు ట్రూప్ కంట్రిబ్యూటింగ్ దేశ గా లెబన్నాన్‌లో శాంతి, భద్రతలకు భారత్ ఎంతో వెచ్చిస్తోంది. జరుగుతున్న పరిణామాలు మాత్రం ఆందోళన కలిగి స్తున్నాయి. పౌరుల రక్షణ, అంతర్జాతీయ చట్టాలు, దేశాల సౌర్వభౌమాధికారాన్ని గౌరవించాలని కోరుతున్నాం . భారతదేశం ఎప్పుడూ పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. లెబనాన్‌లోని భారత పౌరుల భద్రతను అక్కడి ఇండియన్ ఎంబసీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది' అని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు. మోదీ ఆదేశాలతో గల్ఫ్ దేశాల్లో మంత్రులు పశ్చిమాసియాలో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్నామని, గల్ఫ్ ప్రాంతాల్లోని దేశాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు సాగిస్తున్నామని జైశ్వాల్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశ ఇంధన భద్రతను పటిష్టం చేసేందుకు మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని చెప్పారు. విదేశాంగ మంత్రి ప్రస్తుతం మారిషస్‌లో ఉన్నారని, అక్కడి నుంచి 11,12 తేదీల్లో యూఏఈలో తెలిపారు

# పడవ బోల్తా.. తొమ్మిది మంది మృతి

**లక్నో, ఏప్రిల్ 10:** ఉత్తరప్రదేశ్ మథుర సమీపంలోని యమునా నదిలో యాత్రికులతో వెళ్తున్న పడవ బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది మృతి చెందారు. పలువురు యాత్రికులు నదిలో గల్లంతయ్యారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని.. అవి కొనసాగుతున్నాయని జిల్లా మేజిస్ట్రేట్ సీపీ సింగ్ వెల్లడించారు. మథుర సమీపంలో ఫ్లోటింగ్ బ్రిడ్జిని ఈ పడవ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు.
శుక్రవారం మధ్యాహ్నం 2.45 గంటలకు కేసీ ఘాట్ సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. పంజాబ్‌లోని లూథియానా నుంచి రెండు బోట్లలో భక్తులు వస్తున్నారన్నారు. సహాయక చర్యల్లో భాగంగా 17 మందిని



రక్షించామన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమాచారం అందగానే వెంటనే ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టామని జిల్లా మేజిస్ట్రేట్ సీపీ సింగ్ వెల్లడించారు.రాష్ట్ర విపత్తు స్పందన దళం, జాతీయ విపత్తు స్పందన దళంతోపాటు 50 మంది ఈతగాళ్లు సహాయక చర్యల్లో పాల్గొన్నారని జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు. మరోవైపు బలమైన గాలుల కారణంగా నది మధ్యలో ఉన్న పడవ తీవ్రంగా ఊగిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో వేగం పెరిగిన పడవ వంతెనను ఢీ కొట్టి బోల్తా పడిందని డీఎం సీపీ సింగ్ తెలిపారు.

# 60 అడుగుల బోర్‌వెల్‌లో మూడేళ్ల బాలుడు.. కొనసాగుతున్న రెస్క్యూ

**మధ్యప్రదేశ్:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయిన్ జిల్లా ఝులారియా గ్రామంలో పెను విషాదం చోటు చేసుకుంది. భగీరథ్ అనే మూడేళ్ల బాలుడు 60 అడుగుల బోరు బావిలో పడిపోయాడు. గడిచిన 18 గంటలుగా బాలుడిని బయటకు తీసేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కలెక్టర్, ఎస్పీ సహా ఉన్నతాధికారులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాలుడు క్షేమంగా బయటకు రావాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రార్థనలు చేస్తున్నారు.
రాజస్థాన్‌లోని పాలి జిల్లా గుండనాల గ్రామానికి చెందిన ప్రవీణ్ దేవసి కుమారుడు భగీరథ్. బాలుడి వయసు మూడేళ్లు. బాలుడి కుటుంబ సభ్యులు, గొర్రెల కాపరులతో కలిసి



ఝులారియా గ్రామ పరిసరాల్లో గొర్రెలను మేపుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆడుకుంటూ వెళ్లిన బాలుడు, అక్కడ తెరిచి ఉన్న బోరు బావిని గమనించక అందులో పడిపోయాడు. తల్లిదండ్రులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై రెస్క్యూ ఆపరేషన్‌ను ప్రారంభించింది. చిన్నారిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి బృందాలు నిరంతరం శ్రమిస్తుండటంతో, 18 గంటలకు పైగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బాలుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగకుండా పైపుల ద్వారా నిరంతరం ఆక్సిజన్‌ను లోపలికి పంపిస్తున్నారు. ఇప్పటికే ఘటనా స్థలం వద్ద అంబులెన్స్, వైద్య నిపుణుల బృందాన్ని సిద్ధంగా ఉంచారు. మరికొన్ని గంటల్లోనే భగీరథ్‌ను సురక్షితంగా బయటకు తీస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు

# రాజ్యసభకు హరివంశ్‌ను నామినేట్ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ:** రాజ్యసభ మాజీ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తిరిగి రాజ్యసభకు రానున్నారు. ఆయనను రాజ్యసభకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేశారు. ఈ మేరకు శుక్రవారంనాడు గెజిట్ నోటిఫికేషన్ జారీ అయింది. బిహార్ నుంచి జేడీ(యూ) సభ్యుడిగా ఉన్న హరివంశ్ పదవీ కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగిసింది. 2018 నుంచి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ వ్యవహ రిస్తున్నారు.రాజ్యాంగంలోని సెక్షన్3 లోని క్లాజ్ (1), సబ్ సెక్షన్ (ఎ) కింద 69 ఏళ్ల హరివంశ్‌ను రాష్ట్రపతి నామినేట్ చేశారు. రాజ్యసభ నామినేటెడ్ సభ్యుడైన రంజన్ గొగోయ్ ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఖాళీ ఏర్పడింది. హరివంశ్‌ను నామినేట్ చేయడంతో ఈ ఖాళీని భర్తీ చేశారు.కాగా, హరివంశ్‌కు విశేషమైన పార్లమెంటరీ అనుభవం ఉంది. ఎగువ సభలో వివిధ కీలక కమిటీలకు ఆయన సేవలం దించారు. 2014లో రాజ్యసభకు ఎన్నిక కావడంతో పార్లమెంటరీ జర్నీని ఆయన ప్రారం భించారు. 2020లో తిరిగి ఎన్నికయ్యారు. రాజ్యసభ చైర్మన్‌గా, గత బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించారు. క్లిష్ట పరిస్థితుల్లో ఆయన సభను నడిపించిన తీరు అధికార, ప్రతిపక్షాల ప్రశంసలు అందుకుంది. ఈ నేపథ్యంలో ఆయన
సేవలను మరికొంత కాలం వినియోగించుకోవాలని కేంద్రం నిర్ణయించింది.

# పశ్చిమ బెంగాల్ ఎన్నికలు.. మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

**కోల్‌కతా, ఏప్రిల్ 10:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పశ్చిమ బెంగాల్ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టో విడుదల చేశారు. శుక్రవారం 'సంకల్ప పత్ర' పేరుతో మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. బెంగాల్‌లో ప్రతి మహిళకు నెలకు 3 వేల రూపాయలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో యూసీసీ అమలు చేస్తామని చెప్పారు. సెవెన్త్ పే కమిషన్ అమలు చేస్తామని అన్నారు. యువతకు నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి




ఇస్తామన్నారు. ధాన్యానికి 3,100 రూపాయల కనీస మద్దతు ధర కల్పిస్తామన్నారు.ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'బెంగాల్ అభివృద్ధికి 100 రోజుల్లో రోడ్ మ్యాప్ తయారు చేస్తాం. గర్భిణీలకు రూ.21వేల సాయం అందిస్తాం. ఉత్తర బెంగాల్‌లో ఐఐటీ, ఐఐఎం ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగాల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పిస్తాం. బెంగాల్‌లో చీకటి పాలన ముగుస్తుంది. అధికార టీఎమ్‌సీ అవినీతి పాలన అంతం కానుంది.

# మహిళా రిజర్వేషన్లపై బీజేపీ 'మాస్టర్ ప్లాన్'.. పార్లమెంటు బిల్లుకు ముందే దేశవ్యాప్త ప్రచారం

**ఢిల్లీ, ఏప్రిల్ 10 :** ఢిల్లీ వేదికగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దశాబ్దాలుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీనిని ఒక చారిత్రాత్మక విజయంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. భారత రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చట్టంలో అవసరమైన సవరణలు తీసుకువచ్చేందుకు రంగం సిద్ధమైంది. పలు రాష్ట్రాల అధ్యక్షులతో నితిన్ నబీన్ కీలక భేటీ..మహిళ బిల్లుపై దేశవ్యాప్త అవగాహన కల్పించేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో పలు రాష్ట్రాల అధ్యక్షులతో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుతో



పాటు ఇరు రాష్ట్రాల ఇన్‌చార్జ్ కార్యదర్శులు హాజరయ్యారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి ఉన్న ఈ ఐదు రోజుల్లో పలు రాష్ట్రాల వ్యాప్తంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలు..ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళ బిల్లు చర్చకు రానుంది. మూడు రోజుల్లోనే వీటికి ఆమోద ముద్ర వేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్లను 2029 సాధారణ ఎన్నికల నుంచి అమల్లోకి తీసుకురావాలని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనివల్ల చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలుకు, నియోజకవర్గాల పునర్విభజనకు బీజేపీ సర్కార్ సిద్ధమవుతోంది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యను 50 శాతం వరకు పెంచాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ విషయంపై ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపారు.
మహిళా రిజర్వేషన్లపై భిన్నాభిప్రాయాలు. .మహిళా రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నప్పటికీ, అమలు చేసే విధానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్ష పార్టీలు 2011 గణాంకాల కంటే, 2026 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. నియోజకవర్గాల సంఖ్య పెంచడం వల్ల దక్షిణ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందనే ఆందోళనల నేపథ్యంలో 2026 లెక్కల ప్రాధాన్యతను విపక్షాలు నొక్కి చెబుతున్నాయి.

# ఎలక్ట్రిక్ వాహనానికి పొల్యూషన్ చలాన్.. సారీ చెప్పిన పోలీసులు..




**రాజస్థాన్ :** రాజస్థాన్ ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. కాలుష్యానికి ఏమాత్రం కారణంకాని ఎలక్ట్రిక్ వాహనానికి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ లేదంటూ ఓ పోలీసు అధికారి చలాన్ విధించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియా వైరల్ కావడంతో పోలీసుశాఖపై విమర్శలు వెల్లువెత్తాయి.వివరాల్లోకి వెళ్తే.. నాగౌర్ జిల్లాలో ఓ అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ టాటా టియాగో ఎలక్ట్రిక్ కారును ఆపారు. కారు అద్దాలకు సన్‌షేడ్స్ ఉన్నాయని మొదట రూ.200 జరిమానా విధించారు. ఆ తర్వాత పీయూసీ సర్టిఫికెట్ చూపించమని అడగ్గా.. ఎలక్ట్రిక్ వాహనానికి అది అవసరం లేదని కారు యజ మాని వాదించారు. అయినప్పటికీ అధికారి వినిపించుకోకుండా పీయూసీ లేనందుకు మరో రూ.1,500 చలాన్ విధించారు.ఈ ఘటనపై తీవ్ర దుమారం రేగడంతో పోలీసు ఉన్న తాధికారులు స్పందించారు. కారు యజ మానితో వాగ్వాదం జరిగిన గందరగోళంలో పొరపాటున పీయూసీ చలాన్ జారీ చేశామని అంగీకరించారు. ఈ విషయంపై విచారణ జరుపుతున్నామని, పొరపాటున వేసిన ఫైన్‌ను సిస్టం నుంచి రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా కేంద్ర మోటారు వాహన నిబంధనల ప్రకారం బ్యాటరీతో నడిచే ఎలక్ట్రిక్ వాహ నాలకు పీయూసీ మినహాయింపు ఉంది.

# భార్య ఘాతుకం.. భర్త నల్లగా ఉన్నాడని..

**భోపాల్, ఏప్రిల్ 10:** మధ్య ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. భర్త నల్లగా ఉన్నాడన్న కారణంతో వేరే వ్యక్తితో సంబంధం పెట్టుకుందో భార్య. తమ బంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడి సాయంతో భర్తను హత్య చేయించింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. ధర్ ప్రాంతానికి చెందిన 28 ఏళ్ల దేవ్ కృష్ణ పురోహిత్‌కు అదే ప్రాంతానికి చెందిన 25 ఏళ్ల ప్రియాంకతో కొన్నేళ్ల క్రితం పెళ్లయింది. పెళ్లైన నాటి నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. 'నువ్వు నల్లగా ఉన్నావు. నిన్ను పెళ్లి చేసుకోవటం నా కర్మ. నాకు నీకంటే బెటర్ మనిషి దొరుకుతాడు' అంటూ ప్రియాంక తన భర్తను హింసించేది.ఈ నేపథ్యంలోనే రాజ్‌ఘర్‌కు చెందిన కమ్‌లేశ్



పురోహిత్ అనే వ్యక్తితో ప్రియాంక వివాహేతర సంబంధం పెట్టుకుంది. తమ సంబంధానికి దేవ్ కృష్ణ అడ్డుగా ఉన్నాడని వారు భావించారు. ఈ నేపథ్యంలోనే అతడి అడ్డుతొలగించుకోవడానికి మర్డర్ ప్లాన్ వేశారు. కమ్‌లేశ్ తన అనుచరుడు సురేంద్ర భక్తితో దేవ్ కృష్ణను చంపడానికి డీల్ కుదుర్చుకున్నాడు. లక్ష రూపాయలకు డీల్ కుదిరింది. కమ్‌లేశ్ అడ్వాన్స్ కింద 50 వేల రూపాయలు ఇచ్చాడు. పక్కా ప్లాన్ ప్రకారం ఏప్రిల్ 7వ తేదీన సురేంద్ర భక్తి గ్యాంగ్.. దేవ్ కృష్ణ ఇంట్లోకి చొరబడింది.
నిద్ర పోతున్న దేవ్ కృష్ణపై పదునైన ఆయుధాలతో దాడి చేసి చంపేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఇంటి దగ్గరకు వచ్చారు. ఏం జరిగిందని ప్రియాంకను అడగ్గా.. దొంగతనానికి వచ్చిన వాళ్లు తన భర్తను చంపేశారని, ఇంట్లోని 3 లక్షల రూపాయలు విలువ చేసే నగలు దోచుకెళ్లారని చెప్పింది. అయితే, పదే పదే ఆమె మాటలు మారుస్తూ ఉండటంతో పోలీసులకు అనుమానం వచ్చింది.

# తస్మాత్ జాగ్రత్త.. మార్కెట్లో విరివిగా నకిలీ ఆలుగడ్డలు



**హైదరాబాద్:** ఈ మధ్య కాలంలో కల్తీల బెడద బాగా పెరిగిపోతున్నది. దాంతో వినియోగదారులు ఏది కల్తీనో, ఏది స్వచ్ఛమైనదో తెల్చుకోలేక తీవ్ర అయోమయానికి లోనవుతున్నారు. వ్యాపారులు కస్టమర్ల ఆరోగ్యం కంటే వారు వెనకేసుకునే కాసులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉప్పు కల్తీ, పప్పు కల్తీ, వంటనూనె కల్తీ, పాలు కల్తీ, బియ్యం కల్తీ, మాంసం కల్తీ, ఆఖరికి తాగే మంచినీళ్లు కూడా కల్తీ. ఇలా అన్నీ కల్తీమయం అవుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో కల్తీ వెలుగులోకి వచ్చింది. కొత్తగా ఆలుగడ్డలను కూడా కల్తీ చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో వెల్లడైంది.ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాలో ఇటీవల జరిగిన ఫుడ్ సేఫ్టీ అధికారుల రైడింగ్‌లో పెద్ద సంఖ్యలో నకిలీ బంగాళాదుంపలు బయటపడ్డాయి. వాడిపోయిన బంగాళాదుంపలు తాజాగా కనిపించడం కోసం వ్యాపారులు వాటికి కెమికల్స్ పూస్తున్నారు. లాభాల కోసం కక్కుర్తితో వినియోగదారుల ఆరోగ్యాలను ఫణంగా పెడుతున్నారు. కాబట్టి కస్టమర్లు ఆలు గడ్డలు కొనేటప్పుడు కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏవి నకిలీవో, ఏవీ అసలువో పరిశీలించి కొనుగోలు చేయాలి. అదృష్టవశాత్తు నకిలీ ఆలుగడ్డలను గుర్తించడానికి కొన్ని సులువైన మార్గాలు ఉన్నాయి.వాసన : నిజమైన ఆలుగడ్డలు సహజమైన మట్టి వాసన కలిగి ఉంటాయి. నకిలీ ఆలుగడ్డలు అందుకు విరుద్ధంగా కృత్రిమమైన రసాయనాల వాసన కలిగి ఉంటాయి.రంగు : ఆలుగడ్డను కత్తిరించి చూడాలి. నకిలీ కనిపిస్తుంది.

# సీఎం భార్య పాస్‌పోర్ట్ వివాదం.. పవన్ ఖేడాకు ముందస్తు బెయిలు

**హైదరాబాద్:** కాంగ్రెస్ నేత పవన్ ఖేడా తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు కోర్టు వారం రోజుల పాటు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రిణికి భూయాన్ శర్మకు మూడు పాస్‌పోర్టులు ఉన్నాయంటూ ఖేడా చేసిన ఆరోపణలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై రిణికి భూయాన్ కేసు నమోదు చేయడంతో ముందస్తు బెయిలు కోసం ఖేడా తెలంగాణ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ కె.సుజన వారం రోజుల ముందస్తు బెయిలు మంజూరు చేస్తూ, గడువులోగా సంబంధింత కోర్టును ఖేడా ఆశ్రయించాలని పేర్కొన్నారు.భూయాన్‌కు మూడు దేశాల పాస్‌పోర్టులు, విదేశాల్లో లెక్కల్లో చూపని ఆస్తులు ఉన్నాయని ఖేడా ఇటీవల



ఆరోపించారు. ఈ వివరాలను సీఎం తన అఫిడవిట్‌లో దాచిపెట్టారని అన్నారు. ఈ ఆరోపణలను భూయాన్ ఖండించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఢిల్లీలోని ఖేడా నివాసానికి ఇటీవల అసోం పోలీసు బృందం వెళ్లింది. అయితే ఆ సమయంలో ఖేడా తన నివాసంలో లేకపోవడంతో వెనుదిరిగింది.కాగా, ఖేడా తరఫున కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వి హైకోర్టులో తన వాదనలు వినిపిస్తూ, అస్సాం ప్రభుత్వం రాజకీయ కక్షతోనే కేసు పెట్టిందని అన్నారు. అయితే అలాంటిదేమీ లేదని అస్సాం అడ్వకేట్ జనరల్ దేవజిత్ సైకియా కోర్టుకు తెలిపారు. ఖేడా పిటిషన్ తెలంగాణ హైకోర్టు పరిధిలోకి రాదని, కానీ ఆయన తన నివాస చిరునామా హైదరాబాద్ చూపించారని పేర్కొన్నారు.
అస్సాంలో ఖేడా ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేదని, ముఖ్యమంత్రి భార్యపై ఆయన చేసిన ఆరోపణల్లో ఎలాంటి
నిజం లేదన్నారు. దీంతో సంబంధిత కోర్టులో ఖేడా పిటిషన్ వేసేందుకు
హైకోర్టు వారం రోజులు
సమయం ఇచ్చింది.

# నాన్న కలను నిజం చేశా.. రోజు 150 సిక్సర్లు కొట్టేవాడిని..



ఒకేఒక్క ఇన్నింగ్స్‌తో ఐపీఎల్ స్టార్‌గా అవతరించాడు ముకుల్ చౌదరీ ఈడెన్ గార్డెర్స్‌లో ఓటమి అంచున నిలిచిన లక్నో సూపర్ జెయింట్స్ ఒంటిచేత్తో గెలిపించాడీ కుర్రాడు. మూడు ఐపీఎల్ మ్యాచుల అనుభవం మాత్రమే ఉన్న ముకుల్.. ఏడు సిక్సర్లు, సూపర్ అర్ధ శతకంతో కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి విజయాన్ని లాగేసుకున్నాడు. నమ్మశక్యంకాని విధ్వంసంతో లక్నో అభిమానులను ఉర్రూతలూగించిన ఈ యంగ్‌స్టర్ మ్యాచ్ అనంతరం తనను క్రికెటర్‌గా చూడడం కోసం తన తండ్రి పడిన బాధలు, కష్టాలను వెల్లడించాడు. ఐపీఎల్‌లో నయా ఫిని ర్‌గా ముకుల్ చౌదరీ పేరు మార్మోగుతోంది. మ్యాచ్ చేజారుతున్న వేళ క్రీజులోకి వచ్చిన ముకుల్.. సిక్సర్ల మోతతో లక్నో సూపర్ జెయింట్స్‌ను గెలిపించిన తీరును క్రికెట్ దిగ్గజాలు ప్రశంసిస్తున్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఈ కుర్రాడు మాత్రం ఇదంతా ఒక్కరోజులో సాధ్యపడలేదని.. ఈ రోజుకోసం తాను కొన్ని నెలలుగా సాధన చేశానని మ్యాచ్ అనంతరం వెల్లడించాడు.'నా శరీరం సహజంగానే శక్తివంతమైనది. రోజుకు 100 నుంచి 150 సిక్సర్లు కొట్టడం ప్రాక్టీస్ చేసేవాడిని. రోజు ఇలా సిక్సర్లు కొట్టడం సాధన చేయడంతో నా బ్యాట్ వేగం కూడా మెరుగుపడింది. గత ఆరు నెలలుగా నా దినచర్య ఇదే. ఈరోజు నా కష్టానికి తగ్గ ఫలితం దొరికింది' అని తాను మ్యాచ్ విన్నర్‌గా, ఫినిషర్‌గా అవతరించిన తీరును వెల్లడించాడు ముకుల్. అంతేకాదు తనను క్రికెటర్‌గా చూడడం కోసం తండ్రి దిలీప్ చౌదరీ ఎన్నో ఆర్థిక కష్టాలు అనుభవించాడని ముకుల్ తెలిపాడు.


'నా కెరీర్ కోసం నాన్న చాలా ఇబ్బందులు పడాడు. మా ఇల్లు అమ్మగా రూ.21 లక్షలు వచ్చాయి. నాన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం.. హోటల్ వ్యాపారం చేశాడు. నన్ను అకాడమీలో చేర్చిన తర్వాత లోన్లకు ఈఎంఐ కట్టలేక జైలుకు వెళ్లొచ్చాడు. కానీ, ఇప్పుడు అంతా మారిపోయింది. ఈ ఇన్నింగ్స్‌ను ధోనీకి, నాన్నకు అంకితం చేస్తున్నా' అని ఈ మ్యాచ్ విన్నర్ వెల్లడించాడు.హెలిక్యాప్టర్ షాట్..కోల్‌కతా నిర్దేశించిన 182 పరుగుల ఛేదనలో ఒకేఓవర్లో ఓపెనర్లు మర్క్‌రమ్(22), మిచెల్ మార్ష్(15)ను ఔట్ చేసిన వైభవ్ అరోరా లక్నోను దెబ్బకొట్టాడు. కాసేపటికే రిషభ్ పంత్(10)ను గ్రీన్ బోల్తా కొట్టించగా.. పూరన్(15) సైతం విఫలమయ్యాడు. ఆ దశలో ఇంప్యాక్ట్ సబ్ ఆయుశ్ బదొని(54) అర్ధ శతకంతో ఆశలు రేపినా అనుకుల్ రాయ్ అతడిని ఔట్ చేసి మ్యాచ్‌లను కోల్‌కతా వైపు తిప్పాడు. 18వ ఓవర్ వరకూ విజయం కేకేఆర్‌దే అనిపించింది. కానీ, ముకేల్ చౌదరీ(54 నాటౌట్) ఒక్కసారిగా మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. గ్రీన్, వైభవ్ ఓవర్లో సిక్సర్లు, ఫోర్లతో రెచ్చిపోయిన అతడు.. చివరి బంతికి సింగిల్‌తో లక్నోకు చిరస్మరణీయ విజయాన్ని కట్టబెట్టాడు.

# ఐపీఎల్‌కు దూరమైన మిస్టరీ స్పిన్నర్.. సఫారీ ఆల్‌రౌండర్‌కు జాక్‌పాట్..




పంతొమ్మిదో సీజన్‌లో వరసగా రెండు విజయాలతో జోరుమీదున్న లక్నో సూపర్ జెయింట్స్ బిగ్ షాక్. గాయంతో బాధ పడుతున్న వనిందు హసరంగ మెగా టోర్నీకి దూరమయ్యాడు. శ్రీలంక వెటరన్ పంతిమ్మిదో సీజన్ ఆడడం లేదని ఎల్ఎస్‌జీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ టామ్ మూడీ వెల్లడించారు. హసరంగ స్థానంలో దక్షిణాఫ్రికా యువకెరటం జార్జ్ తీసుకున్నామని ఆయన తెలిపాడు.శ్రీలంక మాజీ కెప్టెన్ వనిందు హసరంగ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. ఇటీవల పొట్టి ప్రపంచకప్‌లో గాయపడిన ఈ మిస్టరీ స్పిన్నర్ పూర్తిగా కోలుకోలేదు. దాంతో, అతడు శ్రీలంక బోర్డు నిర్దేశించిన ఫిట్‌నెస్ ప్రమాణాలను అందుకొని.. ఐపీఎల్ ఆడే అవకాశాలు కనిపించడం లేదు. కాబట్టి పంతొమ్మిదో సీజన్‌కు తాను అందుబాటులో ఉండడంపై లక్నో యాజమాన్యానికి హసరంగ హామీ ఇవ్వలేకపోతున్నాడు. ఈ నేపథ్యంలో అతడి బదులు జార్జ్ లిండేను తీసుకుంది లక్నో.'ఈ సీజన్‌కు హసరంగ అందుబాటులో ఉండడనే విషయాన్ని మేము అర్థం చేసుకుంటున్నాం. అతడి స్థానంలో దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ జార్జ్ లిండేను తీసుకున్నాం' అని టామ్ మూడీ వెల్లడించాడు. నిరుడు అబుధాబీలో జరిగిన మినీ వేలంలో హసరంగను రూ.2 కోట్లకు దక్కించుకుంది లక్నో. కానీ, టీ20 ప్రపంచకప్‌లో తొడ కండరాల గాయంతో అతడు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఐపీఎల్‌లోపైనా కోలుకుంటాడని ఆశించిన లక్నోకు నిరాశే మిగిలింది.ఓటమితో పంతొమ్మిదో సీజన్‌ను ఆరంభించిన లక్నో సూపర్ జెయింట్స్ వరసగా విజయాలతో


# మూడో సీడ్‌పై ఆయుశ్ అదిరే విజయం.. భారత పతక ఆశలు సజీవం..



చైనా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి చెలరేగుతున్నాడు. సీనియర్లు చేతులెత్తేసిన చోట తన దూకుడైన ఆటతో ప్రత్యర్థులను మట్టికరిపిస్తున్న ఆయుశ్ సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్‌లో అదుర్స్ అనిపిస్తున్న భారత కుర్రాడు క్వార్టర్స్‌లో మూడో సీడ్ సీడ్ జోనాథన్ క్రిస్టీ (ఇండోనేషియా)ను ఓడించాడు. అద్భుత విజయంతో సెమీస్ చేరిన ఆయుశ్ పతకంపై ఆశలు రేపుతున్నాడు. బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్ పురుషుల సింగిల్స్‌లో ఆయుశ్ శెట్టి జైత్రయాత్ర కొనసాగుతోంది. తొలి రౌండ్‌లోనే ఏడో ర్యాంకర్ చైనా ఆటగాడిని ఇంటికి పంపిన ఆయుశ్ అదే ఊపులో 25వ ర్యాంకరైన చీ యూ జెన్(చైనీస్ తైపీ)ను వణికించాడు.

# రోహిత్, శార్దూల్ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు: చిన్ననాటి కోచ్

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, టీమిండియా క్రికెటర్ శార్దూల్ ఠాకూర్ తన ఫౌండేషన్‌కు ఇప్పటివరకు ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేదని వారి చిన్ననాటి కోచ్ దినేష్ లాడ్ వెల్లడించారు. మైఖేల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, తాను కూడా వారిని ఎప్పుడూ ఏమీ అడగలేదని ఆయన స్పష్టం చేశారు. "క్రికెట్ నుంచి వారు దృష్టి మళ్లించకూడదనే ఉద్దేశంతో నేను వారిని ఏమీ అడగలేదు. కానీ, వారి కెరీర్ ముగిసిన తర్వాత కచ్చితంగా సహాయం చేస్తారనే విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు," అని దినేష్ లాడ్ పేర్కొన్నారు. లాడ్ పర్యవేక్షణలోనే రోహిత్ శర్మ, శార్దూల్ ఠాకూర్ వంటి స్టార్ క్రికెటర్లు ఎదిగారు. 1999లో ఓ సమ్మర్ క్యాంప్‌లో లాడ్ ఆఫ్ స్పిన్నర్‌గా ఉన్న రోహిత్ ప్రతిభను



గుర్తించి, అతనిలో బ్యాటింగ్ నైపుణ్యాన్ని పెంపొందించి గొప్ప బ్యాటర్‌గా తీర్చిదిద్దారు. ఆర్థిక కష్టాల్లో ఉన్న రోహిత్‌కు, లాడ్ తాను కోచ్‌గా ఉన్న 'స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్'లో స్కాలర్‌షిప్‌తో ఉచిత సీటు ఇప్పించి అతని జీవితాన్నే మార్చారు. ప్రస్తుతం లాడ్ తన క్రికెట్ ఫౌండేషన్ ద్వారా నిరుపేద, ప్రతిభావంతులైన క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నారు. లాడ్ కుమారుడు, రంజీ ప్లేయర్ సిద్ధేష్ కూడా ఫౌండేషన్‌కు సహాయం అందిస్తున్నారు. అమెరికా క్రికెటర్ హర్మీత్ సింగ్ రూ.10 లక్షల విరాళం అందించాడు. దేశవాళీ క్రికెటర్ అయిన హర్మీత్, అవకాశాల కోసం అమెరికా వెళ్లి ఆడాడు. ఇటీవల ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో అతను అద్భుత ప్రదర్శన చేశాడు. దినేష్ లాడ్ కామెంట్స్ క్రికెట్ అభిమానులలో ఆశ్చర్యం కలిగించాయి. అంతర్జాతీయ క్రికెటర్‌గా ఎదిగిన రోహిత్ శర్మ తన కోచ్‌కు ఆర్థిక సహాయం చేయకపోవడం నమ్మశక్యంగా లేదని
పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# ఓవర్ నైట్ స్టార్ డమ్- బెస్ట్ ఫినిషర్: ఎవరీ ముకుల్



ఐపీఎల్ లో మరో మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడానికి చివరి బంతి వరకూ పోరాడింది లక్నో సూపర్ జెయింట్స్. మూడు వికెట్ల తేడాతో నెగ్గింది. అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ ఉత్కంఠభరిత పోరులో 21 ఏళ్ల ముకుల్ చౌదరి హీరోగా నిలిచాడు. అతను 27 బంతుల్లోనే అజేయంగా 54 పరుగులు చేసి మ్యాచ్‌ను లక్నో వైపు తిప్పాడు. అతని ఐకానిక్ ఇన్నింగ్స్‌లో 7 భారీ సిక్సర్లు, 2 ఫోర్లు ఉన్నాయి. ఒకాదశలో లక్నో జట్టు 128 పరుగుల వద్ద 7 వికెట్లు కోల్పోయి పరాజయం అంచున నిలిచింది. ఆ సమయంలో కోల్‌కతా దాదాపు విజయం సాధించిందని భావించారు. ఇక్కడి నుంచే ముకుల్ చౌదరి పూర్తి బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. ఒత్తిడిలో అసాధారణ ప్రదర్శన చేశాడు. 17వ ఓవర్‌లో వైభవ్ అరోరా బౌలింగ్‌లో ఫోర్, సిక్సర్ బాదాడు. ఆ తర్వాత 18వ ఓవర్‌లో కార్తీక్ త్యాగి బౌలింగ్ లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టి స్కోరు బోర్డును పరుగులెత్తించాడు.
19వ ఓవర్‌లో కామెరాన్ గ్రీన్ బౌలింగ్‌లో కూడా ముకుల్ తగ్గలేదు. అదే ఓవర్‌లో రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. చివరి ఓవర్‌లో లక్నోకు 14 పరుగులు అవసరం అయ్యాయి. వైభవ్ అరోరా వేసిన మొదటి బంతికి ఆవేశ్ ఖాన్ సింగిల్ తీయగా, రెండో బంతిని ముకుల్ సిక్సర్‌గా మలిచాడు. తదుపరి రెండు బంతులు డాట్స్‌గా వెళ్లాయి. అయిదో బంతికి ముకుల్ మరో సిక్సర్ కొట్టాడు. చివరి బంతికి ఒక పరుగు కావాల్సి ఉండగా, ముకుల్ బ్యాట్‌కు బంతి తగల్లేదు. బై రూపంలో వచ్చిన సింగిల్‌తో లక్నో విజయం సాధించింది.
ఈ మ్యాచ్ ఓవర్ నైట్ స్టార్ అయ్యాడు ముకుల్ చౌదరి. అతని స్వస్థలం రాజస్థాన్‌లోని ఝున్ ఝున్. మహేంద్ర సింగ్ ధోనీ అంటే విపరీత అభిమానం. అతని బ్యాటింగ్ స్టైల్ ను ఫాలో అవుతుంటాడు. కేకేఆర్ తో మ్యాచ్ లో కూడా ఓ హెలికాప్టర్ షాట్ ఆడాడు. దేశీయ క్రికెట్‌లో రాజస్థాన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు ఫస్ట్ క్లాస్, అయిదు లిస్ట్-ఏ, 10 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 17.16 సగటుతో 103 పరుగులు, లిస్ట్-ఏలో 14.20 సగటుతో 71 పరుగులు సాధించాడు.టీ20 క్రికెట్‌లో 46.66 సగటు, 164.70 స్ట్రైక్ రేట్‌తో 280 పరుగులు చేశాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముకుల్ చౌదరి తన మెరుపు బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు.

# మళ్లీ లాభాల్లోకి స్టాక్ మార్కెట్‌లు.. 918 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్



ఒకరోజు విరామానికి తెరదించుతూ దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం మళ్లీ లాభాల బాట పట్టాయి. పశ్చిమాసియా చోటుచేసుకుంటున్న పరిణామాలను ఇన్వెస్టర్లు నిశితంగా గమనిస్తున్నప్పటికీ.. దేశీయంగా కొనుగోళ్ల మద్దతు కొనసాగడంతో సూచీలు భారీ లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ (ావఅంవఙ) 918.6 పాయింట్లు పెరిగి 77,550.25 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 275.5 పాయింట్లు లాభపడి 24,00.6 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో ఒక దశలో సెన్సెక్స్ 77,622.50, నిఫ్టీ 24,074.05 వద్ద ఇంట్రాడే గరిష్ఠాలను తాకాయి. ఏషియన్ పెయింట్స్, ఐషర్ మోటార్స్, బజాజ్ ఆటో, శ్రీరామ్ ఫైనాన్స్ వంటి హెవీ వెయిట్ షేర్లు లాభపడటం సూచీల పెరుగుదలకు దోహదపడింది. బెంచ్‌మార్క్ సూచీలను మించి బ్రాడర్ మార్కెట్లు రాణించడం గమనార్హం. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.48 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.67 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే మిశ్రమ ప్రదర్శన కనబరిచాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి పెరగడంతో నిఫ్టీ ఐటీ సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. మరోవైపు నిఫ్టీ ఆటో, బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు మిగిలిన వాటితో పోలిస్తే వెనుకబడ్డాయి. ఉదయం సెషన్ ప్రారంభంలో కూడా ప్రపంచ మార్కెట్ల సానుకూల సంకేతాలతో సూచీలు లాభాలతోనే మొదలయ్యాయి.

# అందరి నోళ్లూ మూయించాడు గానీ..



ఐపీఎల్ వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ ధరకు కొనుగోలు చేసిన ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ అదరగొట్టాడు. బౌలింగ్ కు పనికిరాడంటూ విమర్శలను ఎదుర్కొంటోన్న వేళ.. లక్నో సూపర్ జెయింట్స్ పై జరిగిన మ్యాచ్ లో సత్తా చాటాడు. ఈ ఆల్ రౌండర్ తన తొలి ఓవర్‌లోనే రిషబ్ పంత్‌ను అవుట్ చేసి విమర్శకులకు దీటుగా సమాధానం ఇచ్చాడు. మొదటి రెండు మ్యాచ్‌లలో బౌలింగ్ చేయనందుకు కామెరాన్ గ్రీన్ అభాసుపాలయ్యాడు .మ్యాచ్ 9వ ఓవర్‌లో గ్రీన్ వేసిన షార్ట్ బాల్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌ను అవుట్ చేసింది. కీలక వికెట్ ఇది. సూపర్ జెయింట్స్ బ్యాటింగ్ లైనప్‌కు తీవ్రంగా దెబ్బతీసింది. ఐపీఎల్ వేలంలో అతన్ని రూ. 25.20 కోట్లతో భారీ ధరకు కొనుగోలు చేసింది కోల్ కత నైట్ రైడర్స్. కెకెఆర్ సీజన్ తొలి రెండు మ్యాచ్‌లలో బౌలింగ్ చేయనందుకు విమర్శలు ఎదుర్కొన్నాడు. బ్యాటింగ్ లోనూ విఫలం అయ్యాడు. తన స్థాయికి తగ్గట్టుగా భారీ ఇన్నింగ్ ఆడలేకపోయాడు. లక్నో సూపర్ జెయింట్స్ పై జరిగిన మ్యాచ్ లో చెలరేగాడు. తొలుత బ్యాటింగ్ లో, ఆ తర్వాత బౌలింగ్ లో సత్తా చాటాడు. 24 బంతుల్లో ఒక సిక్స్, మూడు ఫోర్లతో 32 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు కామెరాన్ గ్రీన్. ఆ తర్వాత బౌలింగ్ ఒక వికెట్ తీశాడు గానీ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. రెండు ఓవర్లల్లో ఒక వికెట్ తీసుకుని 28 పరుగులు ఇచ్చుకున్నాడు. ఈ మ్యాచ్ ను కోల్ కత నైట్ రైడర్స్ ఓడిపోయింది. అయినప్పటికీ కామెరాన్ గ్రీన్ బ్యాటింగ్, బౌలింగ్ లో రిథమ్ అందిపుచ్చుకోవడం ఆ జట్టుకు ఉపశమనాన్ని కలిగించినట్టయింది.
వెన్నునొప్పి కారణంగా కామెరాన్ గ్రీన్ టోర్నమెంట్ ప్రారంభ దశలో బౌలింగ్ చేయబోడని కెకెఆర్‌కు ముందే తెలియజేసింది క్రికెట్ ఆస్ట్రేలియా. అతని వెన్ను కింది భాగంలో గాయమైందని, దీన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, కొద్దిరోజుల పాటు బౌలింగ్ చేయబోడని తేల్చి చెప్పింది. ఇప్పుడిప్పుడే బంతిని అందుకుంటోన్నాడు గ్రీన్. అతను బౌలింగ్ చేయడం కెకెఆర్‌కు మిడిల్ ఓవర్లలో కలిసి వస్తుంది.

# రూ.26 కోట్ల ఆటగాడు ముంచితే.. రూ.2.6 కోట్ల కుర్రాడు గెలిపించాడు



ఐపీఎల్ 2026 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పరాజయాల పరంపర కొనసాగుతోంది. పంజాబ్ కింగ్స్‌తో గత మ్యాచ్‌లో వర్షంతో ఓటమి తప్పించుకున్న కేకేఆర్.. సొంతగడ్డపై మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. గురువారం కోల్‌కతా వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్3 వికెట్ల తేడాతో కేకేఆర్‌ను ఓడించింది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను కేకేఆర్.. చెత్త బౌలింగ్‌తో చేజార్చుకుంది. రూ.25.20 కోట్ల ఆటగాడైన కామెరూన్ గ్రీన్ పేలవ బౌలింగ్‌తో కేకేఆర్ విజయవకాశాలను దెబ్బతీయగా.. రూ.2.6 కోట్ల లక్నో యువ కెరటం ముకుల్ చౌదరి(27 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్స్‌లతో 54 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో చిరస్మరణీయమైన విజయాన్ని అందించాడు. కీలకమైన 19వ ఓవర్ వేసిన కామెరూన్ గ్రీన్ రెండు సిక్స్‌లతో పాటు బౌండరీతో 16 పరుగులు సమర్పించుకొని కేకేఆర్ ఓటమికి కారణమయ్యాడు.చెత్త బౌలింగ్‌తో..ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 181 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే(24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41), అంగ్‌క్రిష్ రఘువంశీ(33 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 45) రాణించగా.. కామెరూన్ గ్రీన్(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 32 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్(24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 39 నాటౌట్) పర్వాలేదనిపించారు. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్, సిద్ధార్థ్, దిగ్వేష్ రతి, ఆవేష్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు
అనంతరం కేకేఆర్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 182 పరుగులు చేసి గెలుపొందింది. ముకుల్ చౌదరితో పాటు ఆయుష్ బదోని(34 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీతో రాణించాడు. కేకేఆర్ బౌలర్లలో వైభవ్ అరోరా(2/38), అనుకుల్ రాయ్(2/32) రెండేసి వికెట్లు తీయగా.. దక్కించుకున్నారు.

# బాబూ.. నీ బౌలింగ్ కో దండం.. 16 ఏళ్ల బుమ్రాకు నో చెప్పేసిన యువీ..



గత కొన్నేళ్లుగా అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టు సాధిస్తున్న అప్రతిహత విజయాల్లో కీలకంగా ఉన్న ఆటగాళ్లలో పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ముందంటాడు. ప్రపంచ వ్యాప్తంగా ఎందరో బౌలర్లు ఉన్నా బుమ్రా స్థానం ప్రత్యేకం. అతని స్వింగ్, యార్కర్లు, బౌన్సర్లు కలగలిపిన బౌలింగ్ ఎదుర్కోవాలంటే అంతర్జాతీయ స్థాయి బ్యాట్స్ మెన్ కూడా గడగడలాడుతున్నారు. అయితే బుమ్రా 16 ఏళ్ల వయసులోనే భారత జట్టులో కీలకంగా ఉన్న యువరాజ్ సింగ్ భయపెట్టాడంటే నమ్మగలరా ?ప్రపంచ స్థాయి ఫాస్ట్ బౌలర్‌గా ఎదగడానికి చాలా కాలం ముందు, 16 ఏళ్ల జస్ప్రీత్ బుమ్రా తన సహజసిద్ధమైన వేగం, మోసపూరిత బౌన్స్‌తో టీమిండియా స్టార్ బ్యాట్స్ మెన్ గా ఉన్న యువరాజ్ సింగ్‌ను ఇబ్బంది పెట్టాడట. అప్పట్లో యువరాజ్ సింగ్ క్యాన్సర్ కు గురై కోలుకుంటున్న సమయంలో నెట్స్‌లో బుమ్రాను ఎదుర్కొన్నాడు. అప్పట్లో ఇంకా చురుగ్గా ఉన్న బుమ్రా వేసే బంతుల్ని ఎదుర్కోలేక యువరాజ్ సింగ్.. ఆ యువకుడిని బౌలింగ్ ఆపమని చెప్పేశాడట.తాను క్యాన్సర్ నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు బుమ్రాకు 16 ఏళ్లని, అతను నెట్స్‌లో చాలా వేగంగా బౌలింగ్ చేస్తున్నానని యువరాజ్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. అప్పుడే క్యాన్సర్ నుండి కోలుకుని క్రికెట్‌లోకి తిరిగి రావడానికి ప్రయత్నిస్తున్నాను కాబట్టి ఈ కుర్రాడు నెట్స్‌లోంచి బయటకు వెళ్లాలని, తనకు బౌలింగ్ చేయడం ఆపమని కోరినట్లు యువీ తెలిపాడు. ఈ కుర్రాడు చాలా ప్రమాదకరంగా బౌలింగ్ చేస్తున్నాడు, నేను బాబూ, ఆపు నువ్వెవరో గానీ!' అన్నానని యువీ గుర్తుచేసుకున్నాడు. అప్పట్లో బుమ్రాకు చాలా లాంగ్ రనప్ ఉండేదని, పెద్దగా నైపుణ్యాలు లేవని, కానీ చాలా వేగంగా బౌలింగ్ చేసేవాడని యువీ వెల్లడించాడు.

## చరిత్రను తిరగరాసిన రణ్‌వీర్ సింగ్.. రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన మొదటి బాలీవుడ్ సినిమాగా 'ధురంధర్ 2'



బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్య ధర్ రూపొందించిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేటను కొనసాగిస్తూ సరికొత్త మైలురాయిని అధిగమించింది. గతంలో 'బాహుబలి 2', 'పుష్ప 2' వంటి చిత్రాలు అన్ని భాషల్లో కలిపి భారీ వసూళ్లు సాధించినప్పటికీ, కేవలం హిందీ వెర్షన్‌లోనే రూ. 1000 కోట్ల నెట్ వసూళ్లను సాధించిన మొదటి భారతీయ చిత్రంగా 'ధురంధర్ 2' రికార్డు సృష్టించింది. ఈ ఘనత సాధించిన తొలి బాలీవుడ్ చిత్రంగా ఇది చరిత్రలో నిలిచిపోనుంది. ఈ సినిమా విడుదలైన నాటి నుంచే థియేటర్ల వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ట్రేడ్ అనలిస్టుల అంచనాలను తలకిందులు చేస్తూ, కేవలం 21 రోజుల్లోనే రూ. 1041 కోట్ల నికర వసూళ్లను రాబట్టింది. ఇక ప్రపంచవ్యాప్తంగా గ్రాస్ వసూళ్ల విషయానికి వస్తే, ఈ చిత్రం ఇప్పటికే రూ. 1665 కోట్ల మార్కును దాటి తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. 2025లో బ్లాక్‌బస్టర్ హిట్ సాధించిన 'ధురంధర్'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, కథా బలంతో పాటు అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్స్‌లతో ప్రేక్షకులను కట్టిపడేసింది. రణ్‌వీర్ సింగ్ తన కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌కు తోడు, సంజయ్ దత్, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటుల కలయిక నిలిచింది.

## 'రాకాస' సక్సెస్ మీట్‌లో నిహారిక కొణిదెల వివాదాస్పద కామెంట్స్... నెట్టింట తెగ ట్రోల్స్

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మించిన తాజా చిత్రం 'రాకాస' బాక్సాఫీస్ వద్ద మంచి స్పందనను రాబడుతూ రెండో వారంలోకి విజయవంతంగా అడుగుపెట్టింది. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన ఈ ఫాంటసీ హారర్ కామెడీకి దర్శకురాలు మానస శర్మ. ఏప్రిల్ 3న విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్ అందుకొని, డీసెంట్ ఓపెనింగ్స్ నమోదు చేసింది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ఇప్పటికే 'సమ్మర్ ఫన్‌టాస్టిక్ బ్లాక్‌బస్టర్' పేరుతో ఒక సక్సెస్ మీట్ నిర్వహించగా, తాజాగా (ఏప్రిల్ 10) 'బ్లాక్‌బస్టర్ డిస్ట్రిబ్యూటర్స్ సక్సెస్ మీట్' పేరిట మరో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్‌కు నిహారికతో పాటు దర్శకురాలు మానస శర్మ, నటుడు బ్రహ్మాజీ, హీరో సంగీత్ శోభన్, హీరోయిన్ నయన్ సారిక, అలాగే మైత్రీ రవి శంకర్ సహా పలువురు డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ, 'రాకాస' సినిమా బ్రేక్ ఈవెన్ అయి, డిస్ట్రిబ్యూటర్లకు లాభాలు తెచ్చిపెట్టిందని తెలిపారు. ప్రేక్షకులు ఇచ్చిన ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ, చిత్రబృందంలోని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానాలు



ఇచ్చారు. కలెక్షన్ పోస్టర్ ఎందుకు రిలీజ్ చేయలేదన్న ప్రశ్నకు స్పందిస్తూ, "నంబర్స్ తక్కువగా వచ్చి ఉంటే డిస్ట్రిబ్యూటర్లు ఇక్కడికి వచ్చేవారు కాదు. రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాల నుంచి వచ్చారు అంటే వాళ్లు హ్యాపీగా ఉన్నారన్న మాట. ఎంతకు కొనుగోలు చేశారు, ఎంత లాభం వచ్చింది అన్న లెక్కలు మా చార్టర్డ్ అకౌంటెంట్స్ చూసుకుంటారు" అని ఆమె చెప్పారు. ఇదే సమయంలో అల్లు అర్జున్ -- అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'రాకా' టైటిల్ గురించి కూడా ఆసక్తికర చర్చ జరిగింది. 'రాకాస' తర్వాత అదే ఫ్యామిలీ నుంచి 'రాకా' అనే టైటిల్ రావడం గురించి అడిగిన ప్రశ్నకు నిహారిక, అది పూర్తిగా కాకతాళీయమే. ఆ టైటిల్ గురించి నాకు ముందుగా ఎలాంటి సమాచారం లేదు. టాప్ సీక్రెట్‌గా ఉంచడంతో మేము కూడా సర్ప్రైజ్ అయ్యాం అని నవ్వుతూ సమాధానం ఇచ్చారు. అయితే ఈ ఈవెంట్‌లో నిహారిక చేసిన ఒక వ్యాఖ్య వివాదానికి దారితీసింది. కార్యక్రమం ముగిసే సమయంలో ఓ మీడియా ప్రతినిధి మరో ప్రశ్న అడగగా, దానికి సమాధానం దాటవేసే క్రమంలో "అయిపోయింది.. హ్యాపీ అంబేద్కర్ జయంతి" అని వ్యాఖ్యానించారు. అయితే బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న జరుపుకుంటారన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అసందర్భంగా ఆ వ్యాఖ్య చేయడం పై కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. 'రాకాస' సినిమా సక్సెస్‌తో పాటు, నిహారిక వ్యాఖ్యలు కూడా ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

## 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' రివ్యూ.. ప్రదీప్ రంగనాథన్ ఫ్యూచరిస్టిక్ కామెడీ ఎలా ఉందంటే




'లవ్ టుడే' 'డ్యూడ్', 'డ్రాగన్' సినిమాలతో యూత్‌లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ప్రదీప్ రంగనాథన్, దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో కలిసి చేసిన తాజా ప్రయోగం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' 2040వ సంవత్సరం నాటి ఫ్యూచరిస్టిక్ కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం నేడు (ఏప్రిల్ 10) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టెక్నాలజీ మనుషుల భావోద్వేగాలను ఎలా శాసిస్తుందో కామెడీగా చెప్పే ప్రయత్నం చేసిన ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో చూద్దాం. కథ: ఈ కథ అంతా 2040వ సంవత్సరంలో సాగుతుంది. అప్పటి ప్రపంచం మొత్తం 'ఎల్ఐకే' (లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ) అనే యాప్ చుట్టూ తిరుగుతుంది. ఈ యాప్ సీఈఓ సూర్య (ఎస్.జె. సూర్య) ఒక టెక్నాలజీ ప్రపంచాన్ని సృష్టించి, యువత ప్రేమ వ్యవహారాలను, వారి ఆలోచనలను తన నియంత్రణలోకి తెచ్చుకుంటాడు. మరోవైపు కథానాయకుడు వాసు (ప్రదీప్ రంగనాథన్), ప్రకృతికి దగ్గరగా ఉంటూ ఫోన్లకు దూరంగా ఉండే వ్యక్తి. అతను ఇన్ఫ్లుయెన్సర్ అయిన ధీమా (కృతి శెట్టి)తో ప్రేమలో పడతాడు. అయితే, ధీమా తన మనసు కంటే 'లైక్' యాప్ ఇచ్చే స్కోర్‌నే ఎక్కువగా నమ్ముతుంది. ఈ క్రమంలో యాప్ కారణంగా వారి ప్రేమకు ఎదురైన అడ్డంకులు ఏమిటి? టెక్నాలజీ కంటే మనసు గొప్పదని వాసు ఎలా నిరూపించాడు? అనేదే మిగతా కథ. విశ్లేషణ: దర్శకుడు విఘ్నేష్ శివన్ ఎంచుకున్న పాయింట్ చాలా కొత్తగా ఉంది. భవిష్యత్తులో టెక్నాలజీ మన జీవితాలను ఎంతగా ప్రభావితం చేస్తుందో ఊహించి చూపించిన విధానం మెప్పిస్తుంది. ముఖ్యంగా ఫస్టాఫ్‌లో 2040 నాటి ప్రపంచాన్ని ఆవిష్కరించిన తీరు, అక్కడి కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయి. అయితే, సెకండ్ హాఫ్‌లోకి వచ్చేసరికి కథ నెమ్మదించింది. బలమైన సంఘర్షణ లేకపోవడం వల్ల కొన్ని సన్నివేశాలు సాగదీసినట్లు అనిపిస్తాయి. క్లైమాక్స్ కూడా ఊహించినట్లుగానే ఉండటం సిని మాకు మైనస్. భావోద్వేగాల కంటే టెక్నాలజీ హడావుడి ఎక్కువైనట్లు అనిపిస్తుంది. నటీనటుల పనితీరు: ప్రదీప్ రంగనాథన్ తనదైన కామెడీ టైమింగ్‌తో మరోసారి ఆకట్టుకున్నాడు. యూత్‌కు కనెక్ట్ అయ్యే బాడీ లాంగ్వేజ్‌తో సినిమాను భుజాన వేసుకున్నాడు. ఎస్.జె. సూర్య తన విలక్షణమైన నటనతో సినిమాలో హైలైట్‌గా నిలిచారు.

## వివాదంలో సోషల్ మీడియా స్టార్ మోనాలిసా వివాహం .. మైనర్ అని తేలడంతో భర్తపై పోక్సో కేసు



కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన సమస్యల్లో పడడంతో దేశవ్యాప్తంగా ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. సహజమైన అందంతో సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మాన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం బయటపడింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. భారత చట్టాల ప్రకారం వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. దీంతో ఈ కేసు మరింత సీరియస్ మలుపు తీసుకుంది. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది. మైనర్ బాలికని వివాహం చేసుకున్నందుకు ఫర్మాన్ ఖాన్ ప్రస్తుతం తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో అతనిపై కఠిన చర్యలు ఉంది.

## మైఖేల్ జాక్సన్‌గా మేనల్లుడు జాఫర్ జాక్సన్.. ఉర్రూతలూగిస్తున్న 'మైఖేల్' ట్రైలర్





ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు.

ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

## కోలీవుడ్ స్టార్ విజయ్ 'జన నాయగన్' లీక్ కలకలం... లీగల్ నోటీసులతో కఠిన హెచ్చరికలు

కోలీవుడ్‌లో భారీ అంచనాల మధ్య రూపొందుతున్న స్టార్ హీరో విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్'కు సంబంధించి కొన్ని కీలక సన్నివేశాలు ఆన్‌లైన్‌లో లీక్ కావడం సినీ పరిశ్రమలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై చిత్రబృందం వెంటనే స్పందిస్తూ, లీక్ అయిన కంటెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయవద్దని, సర్క్యులేట్ చేయవద్దని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు అధికారికంగా లీగల్ నోటీసులు కూడా విడుదల చేశారు. చిత్రాన్ని నిర్మిస్తున్న కేవీఎన్ ప్రొడక్షన్స్ తరఫున న్యాయవాది విజయన్ సుబ్రమణియన్ విడుదల చేసిన నోటీసులో, కొందరు వ్యక్తులు చట్టవిరుద్ధంగా సినిమా సన్నివేశాలను యాక్సెస్ చేసి డౌన్‌లోడ్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ



లీకులు సినిమా కమర్షియల్ విజయంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. లీక్ అయిన వీడియోలను డౌన్‌లోడ్ చేయడం, ఫార్వార్డ్ చేయడం, షేర్ చేయడం, అప్లోడ్ చేయడం లేదా రీపోస్ట్ చేయడం మాత్రమే కాదు, వాటిని సేవ్ చేసుకోవడం కూడా కాపీరైట్ చట్టాల ప్రకారం తీవ్రమైన నేరమని నోటీసులో స్పష్టం చేశారు. ఈ చర్యల్లో పాల్గొనే ప్రతి ఒక్కరిపై వ్యక్తిగతంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఈ లీక్‌కు కారణమైన వ్యక్తులను గుర్తించే ప్రక్రియ ప్రారంభమైందని మేకర్స్ తెలిపారు. సోషల్ మీడియాలో ఈ వీడియోలను వ్యాప్తి చేస్తున్న వారిని ట్రాక్ చేసి, వారిపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అభిమానులు, ప్రేక్షకులు బాధ్యతతో వ్యవహరించి లీక్ కంటెంట్‌ను చూడకూడదని, పంచుకోవద్దని చిత్రబృందం విజ్ఞప్తి చేసింది. ఇక ఈ చిత్రానికి హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ సినిమా మొదట ఈ ఏడాది జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే సాంకేతిక సమస్యలు, సెన్సార్ ప్రక్రియ ఆలస్యంతో విడుదల వాయిదా పడింది. కొత్త విడుదల తేదీపై ఇప్పటికీ స్పష్టత లేదు. ఇంతలోనే కీలక సన్నివేశాలు లీక్ కావడం చిత్ర బృందానికి పెద్ద షాక్‌గా మారింది. ముఖ్యంగా పెద్ద హీరో సినిమా కావడంతో పైరసీ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందుకే మేకర్స్ వెంటనే అప్రమత్తమై, కఠిన లీగల్ చర్యలకు దిగారు. దర్శకులు ఎంతో కష్టపడి రూపొందించే సినిమాలను ఇలాంటి లీకులు తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. కాబట్టి ప్రేక్షకులు బాధ్యతతో వ్యవహరించి పైరసీకి దూరంగా ఉండాలని, సినిమాలను థియేటర్లలోనే ఆస్వాదించాలని చిత్రబృందం మరోసారి విజ్ఞప్తి చేసింది.

## వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక




పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

## అభిమానికి సర్ప్రైజ్ ఇచ్చిన సింగర్ మంగ్లీ.. 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్' ఆటోవాలాతో

తెలంగాణ జానపద గీతాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ప్రముఖ గాయని మంగ్లీ అభిమానుల మనసు గెలుచుకుంది. తాజాగా ఆమె ఓ అభిమానికి ఇచ్చిన సర్ప్రైజ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మంగ్లీకి వీరాభిమాని అయిన ఓ ఆటో డ్రైవర్ తన ఆటోకు 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్' అని పేరు పెట్టి తన అభిమానాన్ని ప్రత్యేకంగా చూపించాడు. ఇదే ఆటోను రోడ్డుపై చూసిన మంగ్లీ, అతన్ని సర్ప్రైజ్ చేయాలని నిర్ణయించుకుంది. కొంత దూరం ఆ ఆటోను ఫాలో అయిన ఆమె, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆ ఆటో డ్రైవర్ దగ్గరకు వెళ్లి పలకరించింది. అకస్మాత్తుగా తన అభిమాన గాయని ఎదురుగా రావడంతో ఆ ఆటోవాలా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మంగ్లీ అతనితో కలిసి సెల్ఫీ దిగడం, కాసేపు మాట్లాడడం ఆ అభిమానికి మరపురాని క్షణంగా మారింది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను మంగ్లీ




తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ భావోద్వేగ పోస్ట్ పెట్టింది. "ఈ రోజు నా మనసు ఎంతో కదిలిపోయింది. ఒక అభిమాని తన ఆటోపై నా పేరును 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్'గా రాసుకోవడం చిన్న విషయం అనిపించినా, అది నాకు ఎంతో విలువైనది. ఆయనకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమే నాకు ప్రేరణ" అంటూ రాసుకొచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతూ, మంగ్లీ సరళతను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. నడిరోడ్డుపై అభిమానితో కలిసిపోవడం ఆమె వినమ్రతను చాటిందని కామెంట్లు చేస్తున్నారు. ఇక మంగ్లీ జర్నీ విషయానికి వస్తే ఆమె అసలు పేరు సత్యవతి చౌహాన్. ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన ఆమె, తెలంగాణ జానపద గీతాల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. టీవీ ప్రోగ్రామ్‌లతో ప్రారంభమైన ఆమె ప్రయాణం, జానపద పాటల ద్వారా గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించింది. బోనాలు, బతుకమ్మ పండుగల సందర్భంగా ఆమె పాడిన పాటలు విపరీతంగా పాపులర్ అయ్యాయి. ఆ తర్వాత సినిమాల్లో కూడా అవకాశాలు అందుకొని వరుస హిట్లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. 'శైలజా రెడ్డి అల్లుడు'తో సినీ ప్రయాణం మొదలుపెట్టిన ఆమె, 'రాములో రాములో', 'సారంగదరియా', 'భూమ్ బద్దల్' వంటి పాటలతో భారీ క్రేజ్ సంపాదించింది. తాజాగా వచ్చిన పాటలతో కూడా కొనసాగుతోంది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567